www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024 | Kadapa | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | కడప

## మండుతున్న ఎండలు



● జిల్లాలో కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలు

కడప (సెవెన్‌రోడ్స్), మే 4: జిల్లాలో ఎండలు మండుతూనే ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా శనివారం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మండలాల వారీగా నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే.. అత్యధికంగా కలసపాడు, శ్రీఅవధూత కాశినాయన మండలంలో 46.5 డిగ్రీలు నమోదైంది. సింహాద్రిపురం 46, అట్లూరు 45.3, బి.కోడూరు 45, బద్వేలు 44.4, బి.మఠం 45, చక్రాయపేట 45.3, చాపాడు చెన్నూరు 45, చింతకొమ్మదిన్నె 44.7, దువ్వూరు 44.5 గోపవరం 44.8, జమ్మలమడుగు, కడప 45.6, కమలాపురం, ముద్దనూరు 45.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే ఖాజీపేట 44.7, కొండాపురం 44.3, లింగాల 45.5, మైలవరం 45.4, పెద్దముడియం 45.1, పోరుమామిళ్ల 45.4, ప్రొద్దుటూరు 45.3, పులివెందుల 43.1, మైదుకూరు 45, సిద్దవటం 45.6 ,తొండూరు 45.5, వల్లూరు 45.4, వీఎన్ పల్లె 44.8, వేంపల్లె 43.8, వేముల 44.1, ఒంటిమిట్ట 45.6, ఎర్రగుంట్ల 44.3, రాజుపాలెం 45.1 డిగ్రీలు నమోదయ్యాయి.



# జగన్.. మాపై పగ ఎందుకు..?

ఏ ఆదరువూ లేని వృద్ధులకు, వితంతువులకు.. ఎదుటి మనిషి సాయంపై ఆధారపడి జీవనం సాగించే దివ్యాంగులకు పింఛన్ కొండంత అండ. వీరి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఎన్నికల వేళ జగన్ ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపింది. పింఛన్ల పేరుతో ఎవ్వరినీ ప్రలోభ పెట్టకుండా వారి ఇళ్లవద్దకే వెళ్లి పింఛన్లు అందజేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించినా.. జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు.. బాధితులను మండే ఎండల్లో బ్యాంకుల వద్దకు పరుగులు పెట్టించింది. చాలామందికి బ్యాంకుల్లో డబ్బులు పడలేదు. దీంతో వీరు సచివాలయాలకు, బ్యాంకులకు, ఇంటికి తిరగలేక.. వడదెబ్బకు గురై కొందరు చనిపోతున్నారు. పలువురు అస్వస్థతకు గురవుతున్నారు. జగన్.. మాపై ఎందుకింత పగ అని పింఛనుదారులు ప్రశ్నిస్తున్నారు.



- ఇళ్ల వద్ద పింఛన్లు ఇవ్వలేరా..?
- ఆవేదన వ్యక్తం చేస్తున్న పండుటాకులు
- పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద బారులు
- ఎండలకు అవస్థలు పడుతున్న లబ్ధిదారులు
- వడదెబ్బతో పలువురు మృతి





కడప కాగితాల పెంటలోని ఏపీజీబీ వద్ద పింఛన్ డబ్బుల కోసం వృద్ధుల పడిగాపులు

కడప (ఎన్టీఆర్ సర్కిల్), మే 4: మండువేసవిలో పింఛన్ల కోసం బయటకు వచ్చిన వృద్ధులు వడదెబ్బకు గురవుతున్నారు. ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ.. పింఛన్ల డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని అధికారులు చెప్పడంతో పలుచోట్ల పెన్షనర్లు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. బ్యాంకు అధికారులు మాత్రం మీ ఖాతాల్లో జమ కాలేదంటూ చెబుతుండడంతో తిరిగి సచివాలయాల వద్దకు.. మళ్లీ బ్యాంకుల వద్దకు తిరగలేక అవస్థలు పడుతున్నారు. గతంలో ప్రతి నెలా ఇంటి వద్దకే వచ్చి పింఛను ఇస్తుండడంతో ఈ ప్రభుత్వం ఎంతో మేలు చేస్తుందని భావించారు. ఈ రెండు నెలలు వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ వద్దని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. పింఛనుదారులకు గతంలో మాదిరిగానే ఇళ్ల వద్దనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. కానీ అధికార వైసీపీ ప్రతిపక్ష టీడీపీపై విషం చిమ్మే ధోరణిలో భాగంగా పింఛన్లను జమ చేయడంలో ఒక కొత్తనాట కానికి తెర తీసింది. వాస్తవానికి సచివాలయంలోని సిబ్బందికి కూడా పింఛనుదారుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయా లేదా అనేది తెలుస్తుంది. కానీ పలు సచివాలయాల సిబ్బంది పింఛన్లకు డబ్బులు పడ్డాయి వెళ్లండి అంటూ చెప్పడంతో వృద్ధులు ఎండను సైతం లెక్కచేయకుండా బ్యాంకుల వద్దకు పరిగెత్తి బారులు తీరుతున్నారు. ఈ క్రమంలో వడదెబ్బకు గురై మరణిస్తున్నారు.

### పింఛనుకు పోతే ప్రాణం పోయింది

పెండ్లిమర్రి మండల పరిధిలోని కొత్తగిరిపల్లె పంచాయతీకి చెందిన వెంకటన్న అనే వృద్ధుడు సచివాలయానికి 1వ తేదీ నుంచి పింఛను కోసం తిరిగాడు. శుక్రవారం రాత్రి వడదెబ్బకు గురయ్యాడు. అతన్ని కుటుంబ సభ్యులు వేంపల్లె ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సచివాలయానికి వెళ్లి సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చుట్టూ మూడురోజులుగా తిరిగినా ఫలితం లేదని.. పింఛను అకౌంటులో వేయలేదని వారి కుటుంబ సభ్యులు వాపోయారు. పింఛనుకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బద్వేలు పట్టణంలోని సురేంద్రనగర్‌లో నివాసం ఉంటున్న నాగిపోగు ఎల్లమ్మ (64) వితంతు పెన్షన్‌కోసం బ్యాంకు దగ్గరకు రెండుసార్లు వెళ్లి వడదెబ్బకు గురై చికిత్స పొందుతూ మృతి చెందారు. పోరుమామిళ్ల రోడ్డు అమ్మవారిశాల వీధికి చెందిన వల్లెంకొండు రామయ్య(72) సైతం పెన్షన్‌కోసం వెళ్లి ఆధార్‌కార్డు లింకుకాకపోవడంతో ఇంటికి తిరిగి వచ్చి ఎండ తీవ్రతను తట్టుకోలేక మృతి చెందాడు. అలాగే బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు దర్గావీధికి చెందిన షేక్ మెహరూన్ (70) పెన్షన్ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగి తీవ్ర అస్వస్థతకు గురై శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

### మండే ఎండల్లో తిరగలేక..

జిల్లా వ్యాప్తంగా పెన్షనర్లు ఇదే తీరులో అవస్థలు పడుతున్నారు. పింఛను డబ్బులు చేతికి అందుతాయనే ఆలోచనతో బయటకు వస్తున్న వృద్ధులు తీరా డబ్బులు పడకపో వడంతో తిరిగి ఇల్లు చేరుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. మండే ఎండల కారణంగా కొంతమంది గొంతు తడారిపోయి కళ్లు బైర్లు కమ్మి కింద పడిపోతున్నారు. కేవలం ఓటర్లను మభ్యపెట్టేందుకే జగన్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని వృద్ధుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని పలువురు ఆరోపిస్తున్నారు. గత నెలలో కూడా ఇదే పరిస్థితి ఉంటే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అప్పటికప్పుడు సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ల పంపిణీ చేపట్టారు. అటువంటి చర్యలు ఈ నెల ఎందుకు తీసుకోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

#### ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలి..



అధికార యంత్రాంగం పింఛన్ల పంపిణీకి ముందస్తుగా చర్యలు తీసుకుని ఉంటే బాగుండేది. అసలు ఈ నెల పింఛను వచ్చిందా లేదా అనే వివరాలు కూడా ఎవరూ చెప్పడంలేదు. సచివాలయంలో అడిగితే ఖాతాలో పడింది అంటున్నారు. బ్యాంకుల వద్దకు వెళితే వారు పడలేదు అంటున్నారు. ఎప్పటిలాగా ఇంటివద్దనే పింఛన్లు ఇవ్వాలి.

- బీబీ, పింఛను లబ్ధిదారు, కడప

#### పెన్షనర్ల మృతికి ప్రభుత్వానిదే బాధ్యత..



అవ్వాతాతలకు ఇంటి వద్దనే పింఛను ఇవ్వాలని ఇప్పటికే చంద్రబాబునాయుడు లేఖ ఇచ్చారు. కానీ ప్రజల్లో టీడీపీ పట్ల వ్యతిరేకత తీసుకువచ్చేందుకు ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గకరంగా ఉంది. మండే ఎండల కారణంగా ఇప్పటి వరకు పలుచోట్ల పింఛన్‌దారులు మృతి చెందారు. వారిమృతికి కారణం చీఫ్ సెక్రటరీ బాధ్యతారాహిత్యమే. ఆయనపై వెంటనే కేసులు నమోదు చేయాలి. అవ్వాతాతలకు ఇంటి వద్దనే పింఛను ఇవ్వాలనేది టీడీపీ డిమాండ్.

- బి.హరిప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీడీపీ

## వైఎస్ బిడ్డను గెలిపించండి.. జీవితాన్ని అంకితమిస్తా

● ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి



కడప(కలెక్టరేట్), మే 4: ముస్లిం మైనార్టీలంటే వైఎస్‌కు వల్లమాలిన ప్రేమ అని, వారి సంక్షేమం అభివృద్ధి కోసం నాలుగు శాతం రిజర్వేషన్లు పోరాడి తెచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదే అని... ఎంపీగా తనను గెలిపిస్తే నా జీవితం మీకు అంకితం చేస్తానని పీసీసీ అధ్యక్షురాలు, కడప ఎంపీ అభ్యర్థి షర్మిలారెడ్డిని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కడప అసెంబ్లీ అభ్యర్థి అఫ్జల్‌ఖాన్‌తో కలసి కడప నగరంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిలారెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నెర వేర్చడంలో సీఎంగా జగన్ విఫలమయ్యారన్నారు. వివేకానందరెడ్డి రక్తం న్యాయం కోసం ఎదురు చూస్తోందని, అందుకే ఎన్నికల్లో పోటీ తప్పలేదన్నారు. డబ్బు అధికారంతో ఎన్నికల్లో గెలిచేందుకు వస్తున్నారని వైఎస్ బిడ్డ షర్మిలారెడ్డి ఎంపీగా కావాలో, మా చిన్నాన్న వివేకానందరెడ్డిని చంపిన అవినాశ్ కావాలో మీరే నిర్ణయించుకోవాలని ప్రజలను వేడుకున్నారు. వైఎస్ బిడ్డ... మీ బిడ్డా అని మీరు గెలపిస్తే ఇదే కడప గడ్డపై నా జీవితాన్ని అంకితం చేస్తానన్నారు. ఇక గత ఎన్ని కల్లో ఓటేసి గెలిపిస్తే డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయరు సురేశ్‌బాబు, ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి అంతా కలిసి కడపను దోపిడీ చేశారు. ఈ ఐదేళ్ల పాలనలో ప్రజల సమస్యలను గాలికి వదిలే శారు. వేసవిలో గుక్కెడు నీళ్లు ఇచ్చే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు సలావుద్దీన్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు అలీఖాన్, నగరఅధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## భద్రతా నిఘా చర్యలను పటిష్టం చేయాలి

● రాష్ట్ర ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా

కడప(కలెక్టరేట్) మే 4: జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా చేపట్టిన పోలీ సు భద్రతా నిఘా చర్యలను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా (రిటైర్డ్ ఐపీఎస్) ఎన్నికల నిర్వహణ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో దీపక్ మిశ్రా కర్నూలు రేంజ్ డీఐజీ విజయరావు, జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జిల్లా సాధారణ పరిశీలకులు కునాల్‌సిల్కు, భానుదాస్ పావెలతో కలసి ఎన్నికల వ్యయ పరిశీలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత కోసం జిల్లా యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక వ్యయ పరిశీలకులకు వివరించారు. జిల్లాలోని 2035 పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సజావుగా జరుగుతున్నాయన్నారు. పోస్టల్ ఓటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న, విడుదల చేసిన డబ్బు, బంగారు తదితర అంశాలపై దీపక్ మిశ్రాకు వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 6272 మంది భద్రతా సిబ్బందిని సిద్ధం చేశామని తెలిపారు. ఈ సమీక్షలో ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ భారతి, సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనా, పోలీసు పరిశీలకులు అర్పిత్‌సేన్ ఠాకూర్, నగర కమిషనరు ప్రవీణ్‌చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో గంగాధర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## నేడు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాక

ఎర్రగుంట్ల, మే 4: కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆదివారం జిల్లాకు రానున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఢిల్లీల్లో బయలుదేరి 12 గంటలకు కడపకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఎర్రగుంట్ల హెలిప్యాడ్‌కు చేరుకుని.. తిప్పలూరులోని ఏకేఆర్ కళ్యాణ మంటపంలో జరిగే ఎన్డీయే కూటమి కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు. కార్యక్ర మంలో ఎన్‌డీఏ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు సి.ఆదినారాయణరెడ్డి, సి.భూపేష్ రెడ్డిలతో పాటు జిల్లాకు చెందిన ఎన్‌డీఏ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొంటున్నట్లు పార్టీ వర్గాల వారు తెలిపారు. ఆయన రాక కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## జగన్ పాలనలో.. ఆహ్లాదం కరువు



మైదుకూరులో మొక్కలు సచ్చిపోయి మొండిగా ఉన్న డివైడరు

● ఐదేళ్లు అవుతున్నా.. అతీగతి లేని ప్రగతి

● కలగా బ్రహ్మంసాగర్ ఏకో పార్కు

మైదుకూరు, మే 4: జగన్ ఐదేళ్ల పాలనలో పర్యా టకులకు ఆహ్లాదం కరువైంది. ప్రకృతి సోయగాల ను ఆస్వాదిస్తూ.. మధురానుభూతితో ఆహ్లాదం పొందాలనుకునే పర్యాటకుల కల నేరవేర లేదు. పవిత్ర పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో ఏకో పార్కు మంజూరై.. నిధులు కేటాయించినా పనులు నామమాత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. ఇక్కడ జలవిహారం కోసం ఏర్పాటు చేసిన పడవలు సైతం ఏళ్ల తరబడి విశ్రాంతి తీసుకుం టున్నాయి. ఇక మైదు కూరులో ఆహ్లాదం పంచాల్సిన పార్కు కలగా మారింది. పార్కు కోసం కేటాయించిన స్థలంలో ఇసుక డంప్‌తో దర్శనమిస్తోంది.

### పార్కు కాదు.. ఇసుక డంప్

నియోజకవర్గ కేంద్రమైన మైదుకూరులో పట్టణాభివృద్ధి కింద పార్కు ఏర్పాటు కోసం స్థలం కేటాయించారు. అయినా ఇంత వరకు అక్కడ చిన్నపాటి ప నులు కూడా చేపట్టలేదు. పార్కుకు కేటాయించిన స్థలంలో ఇసుక డంప్‌ను ఏర్పాటు చేశారు. స్మార్ట్ సిటీలో భాగంగా పార్కు ఏర్పాటు కోసం రూ.2 కో ట్లు నిధులు కేటాయించి నంద్యాల రోడ్డులోని ఏపీ ఎస్పీ డీసీఎల్ డీఈఈ కార్యాలయం పక్కన స్థల సేకరణ చేశారు. మైదుకూరు మున్సిపాలిటీ అయ్యి 10 ఏళ్లు అవుతున్నా పార్కు లేదని.. స్మార్ట్ సిటీ కింద ఇక్కడ పార్కు ఏర్పాటు చేస్తున్నారని ఆనందంలో ఉన్న పట్టణ వాసుల చిరకాల వాంఛ జగన్ ప్రభుత్వంలో నెరవేర లేదు.

### ఆహ్లాదం హుష్‌కాకి..

మైదుకూరు పట్టణంలో పట్టణ వాసుల ఆహ్లాదం, వ్యాయామం, వాకింగ్ కోసం ఎర్రచెరువు, కేసీ కాలువ, కడ్డీల వంక పక్కన మొక్కలు నాటి సుందరీకరణ పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదు. మరి కొద్ది రోజుల్లో ఆయన పదవీకాలం కూడా ముగియనుంది. అయితే ఎర్రచెరువు చుట్టూ కొంత పనులు ప్రారంభిం చారు. ఇక పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డు ప్రధాన రహదారి లో ఉన్న డివైడర్లపై లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పూల మొక్కలు నాటారు. కానీ, అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడంతో మొక్కలన్నీ చనిపోయాయి. దీంతో లక్షలాది రూపాయలు బూడిది దలో పోసిన పన్నీరు కాగా.. పట్టణ వాసుల ఆహ్లాదం బోరుమంది.



మైదుకూరులో పార్కు స్థలంలో కనిపిస్తున్న ఇసుక డంప్

### కలగా.. బ్రహ్మంసాగర్ ఏకో పార్కు

పవిత్ర పుణ్యక్షేత్రమైన బి.మఠంలోని బ్రహ్మంసాగర్ వద్ద చూట్టూ కొండలు, పచ్చదనంతో కూడిన ఆహ్లాదం ఉంటుంది. అక్కడ ఏకో పార్కు నిర్మించాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడంతో నిర్మించేందకు కేంద్రం అంగీకరించింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏకో పార్కు ఏర్పాటు చేసేందుకు రూ.3 కోట్లు నిధులు కేటాయించారు. అయితే కోటి రూపాయలతో కాంట్రాక్టరు నామ మాత్రంగా పనులు చేసి నిలబెట్టేశారు. దీంతో ఏకో పార్కు కోసం కలలు కన్న పర్యాట కులు ఆశ నిరాశే అయ్యింది.

### నిలబడిపోయిన బోటు షికారు

బ్రహ్మంసాగర్‌లో బోటు షికారు గత మూడేళ్లుగా అర్థాంతరంగా ఆగిపోయింది. బ్రహ్మంసా గర్ జలాశయంలో 17.735 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉన్నా కూడా ఒక్కసారైనా కనీసం 8 టీఎంసీలు కూడా నీటిని నిల్వ ఉంచలేదు. కాగా ప్రస్తుత ప్రభుత్వంలో కేవలం 3.740 టీఎం సీలు నీటిని ఉంచారు. కాగా జలాశయంలో పర్యాటకులు జల షికారు కోసం ఏపీ టూరిజం వారు బోటును ఏర్పాటు చేశారు. అయితే మూడేళ్ల క్రితం గోదావరిలో పడవ ప్రమాదం జరగడంతో అప్పటి నుంచి బ్రహ్మంసాగర్‌లో బోటు షికారును నిలిపేశారు. దీంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు బోట్లు జలాశయంలోనే విశ్రాంతి తీసుకుంటున్నాయి. బ్రహ్మంగారి మఠం నుంచి బ్రహ్మంసాగర్ వెళ్లేందుకు ఉన్న రహదారి కూడా రాళ్లు రప్పలు లేచి గుంతల మయంగా తయారైంది.



బ్రహ్మంసాగర్ వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బోటు

# ఓటుకు నోటు సిద్ధం





వైసీపీ ఐదేళ్ల పాలనలో జీతభత్యాలు, విధి నిర్వహణ, ఆర్థిక ప్రయోజనాల్లో ప్రభుత్వ ఉద్యోగులను జగన్ రాచి రంపాన పెట్టారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు ఇలా అందరూ జగన్ పాలనలో బాధితులే. వీరంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నట్లు జగన్ అండ్ కో గుర్తించింది. అందుకే ఉపాధ్యాయులను ఎన్నికల విధుల్లో లేకుండా చేసేందుకు నానాతంటాలు పడింది. అయితే ఈసీ ఒప్పుకోలేదు. దీంతో ఇప్పుడు ఓటు కోసం వారిని ప్రసన్నం చేసుకొనేందుకు వైసీపీ డబ్బులు అనే ఎత్తుగడకు తెర లేపింది.

● ప్రలోభాలకు తెర లేపిన వైసీపీ

● ఉద్యోగులకు డబ్బులతో ఎర

● పోస్టల్ బ్యాలెట్ ఓటుకు రూ.3వేలు పంపిణీ

(కడప-ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సమయం దగ్గర పడే కొద్దీ వైసీపీ తన అమ్ములపొదిలో ఉన్న డబ్బు అనే అస్త్రాన్ని బయటకు తీస్తోంది. ఎంతైనా సరే.. ఓటుకు నోట్లు వెదజల్లి మళ్లీ గెలిచేందుకు సిద్ధమవుతోంది. ఏ పార్టీ అయినా సరే ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు జనాలకు చేసిన మేళ్లు, అభివృద్ధి, ఉద్యోగాల కల్పన చెప్పుకుని ఓట్లకు వెళుతుంది. అయితే జగన్ పాలన అంతా దందాలు, సెటిల్‌మెంట్లు, ప్రశ్నించేవారి గొంతు నొక్కడంతో సాగింది. అయితే జగన్ మాత్రం బటన్ నొక్కుడు కార్యక్రమాన్ని గొప్పగా చెప్పుకుంటారు. బటన్ నొక్కుడు లేకుంటే జనం రోడ్డున పడేవారు అనే స్థాయిలో కటింగ్ ఇస్తారు. అయితే వాస్తవానికి జగన్ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి లేదు, ఉద్యోగాలు లేవు. ధరల భారం, కల్తీ మద్యం, భూకబ్జాలతో సాగింది. దీంతో వైసీపీ పాలనపై జనాల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. వీటన్నింటిని అధిగమించి ఈ ఎన్నికల్లో ఎలాగైనా గట్టెక్కేందుకు ప్రలో భాలకు తెరలేపింది. ఇందులో భాగంగా ఇప్పుడు పోస్టల్‌బ్యాలెట్ కోసం ఉద్యోగ ఉపాధ్యాయులకు నోటుతో ఎర వేయడం చూసి ఔరా అంటూ ఆశ్చర్య పోతున్నారు.

ఈ నెల 13న ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి నేడు, రేపు, ఎల్లుండి ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరగనుంది. అయితే ఈ సారి ఎన్నికలు ఆషామాషీగా లేవు. ప్రతి ఓటు కీలకంగా మారుతుంది. దీన్ని పసిగట్టిన వైసీపీ తొలుత పోస్టల్ బాలెట్‌పై గురి పెట్టిందంటున్నారు. జిల్లాలో 23వేలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే పోస్టల్ బ్యాలెట్‌లో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను మండలాల వారీగా వారి పేర్లు, ఫోను నెంబర్లు సేకరించిన వైసీపీ నేతలు ప్రలోభాలకు తెర లేపినట్లు చెబుతున్నారు. ఎన్నికలకు తొమ్మిది రోజులు ముందే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కొనుగోలుకు గేట్లు తీశారనే ఆరోపణలున్నాయి.

### పోస్టల్ బ్యాలెట్ ఎక్కడెక్కడంటే..

జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. బద్వేలులో జడ్పీ హైస్కూలు, కడపలో గాంధీనగర్ మున్సిపల్ హైస్కూలు, పులివెందులలో అహోబిళాపురం ఉన్నత పాఠశాల, కమలాపురం జడ్పీ బాలికోన్నత పాఠశాల, జమ్మలమడుగు ప్రభుత్వ జూనియర్‌కాశాల, ప్రొద్దుటూరు ఏబీయం హైస్కూలు, మైదుకూరు జడ్పీ పాఠశాల, ఇతర జిల్లాల వారికి కడపలోని జయనగర్ కాలనీలో ఉన్న మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలను కేటాయించారు. కాగా, జిల్లాలో మొత్తం 51,450మందిని పోస్టల్ బ్యాలెట్‌కు అర్హులుగా గుర్తించగా.. 23,203 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో బద్వేలులో 3296, కడప 5552, పులివెందుల 2954, కమలాపురం 2292, జమ్మలమడుగు 2290, ప్రొద్దుటూరు 3550, మైదుకూరు 2569 మంది పోస్టల్ ఓటు వినయోగించుకోనున్నారు.

### ప్రలోభాలకు తెర

జగన్ ప్రభుత్వ విధానాలతో ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనలను పట్టించుకోకుండా వారి పట్ల అమానుషంగా వ్యవహరించారు. టీచర్లను మరీ చిన్నచూపు చూశారు. ఉద్యోగుల పరిస్థితి అంతే. అంగన్వాడీ కార్యకర్తలకు హామీ ఇచ్చి పక్కన పెట్టేశారు. వీరందరికీ జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందంటారు. అయితే ఈ ఓట్ల కోసం వైసీపీ నోటు అనే ఆయుధాన్ని ప్రయోగించినట్లు చెబుతారు. అందుకే పోస్టల్ బ్యాలెట్ ఓటును రూ.3వేలు ఇచ్చి కొనగోలు చేస్తున్నట్లు ప్రచారం ఉంది. కడప, బద్వేలు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, జమ్మలమడుగు ప్రాంతాల్లో రూ.3వేలు ఇచ్చినట్లు సమాచారం. ఇక సీఎం సొంతగడ్డ పులివెందులలో కూడా రూ.3వేలు ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే టీడీపీ నేతలు రూ.1500, రూ.2వేలు ఇస్తున్నట్లు ప్రచారం ఉంది. మొత్తానికి అయితే వైసీపీ ప్రలోభాలకు తెర లేపడం చర్చనీయాంశమైంది.

# ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటి సరఫరా

- మౌలిక వసతుల కల్పనే ధ్యేయం
- టీడీపీని గెలిపించండి.. అభివృద్ధి చేస్తాం
- పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి






కడప నగరంలో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి.. మాట్లాడుతున్న కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి.. టీడీపీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాసరెడ్డి... హాజరైన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

కడప (ఎర్రముక్కపల్లె), మే 4 : ప్రతి ఇంటికీ రక్షిత మంచి నీరు సరఫరా చేసేందుకు టీడీపీ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి తెలిపారు. కడప నియోజకవర్గపరిధిలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తుందన్నారు. శనివారం కడప నగరంలో 29, 30 డివిజన్లకు సంబంధించి గోకుల్ టీపాయింట్, గోకుల్ సర్కిల్ సమీపంలో రోడ్‌షో, అనంతరం సమావేశం నిర్వహించారు. అలాగే 31వ డివిజను అలంకార్ టీసర్కిల్, రెండో గాంధీబొమ్మ సమీపంలో రోడ్‌షో నిర్వహించి కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రామాల నుంచి మండల, జిల్లా కేంద్రాలకు రోడ్ల నిర్మాణం, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే ప్రాజెక్టులు త్వరితగతిన నిర్మించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. పారిశ్రామికీకరణకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునఃప్రతిష్ఠించి భారీ స్థాయిలో దేశవిదేశీ పెట్టుబడులను ఆకర్షించి పరిశ్రమల ఏర్పాటు ద్వారా రాష్ట్ర ఆదాయం పెంచడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. కొత్త ఇండస్ట్రియల్ పాలసీ కింద పూర్తి స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేంతిక పరివిజ్ఞానం వినియోగం ద్వారా తగు ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వైల్డ్ లైఫ్ అడ్వంచర్, హెరిటేజ్, ఈకో తదితర టూరిజం సర్క్యూట్‌లు ఏర్పాటు చేసి ఉపాధి కల్పనకు ప్రోత్సహిస్తామన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ఆధారిత పరిశ్రమ స్థాపనకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలిచ్చి రైతుల ఆదాయం పెంచడంతో పాటు ఉపాధి కల్పనకు ఉద్యమిస్తామన్నారు. హిందూ దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంటు బోర్డు ఏర్పాటు చేసి ప్రైవేటు దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు మినిమం వేతనం ఉండేలా చర్యలు చేపడతామన్నారు. వార్షిక ఆదాయం 50 వేలకు పైన ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు కనీస వేతనం రూ.15వేలకు పెంచుతున్నటు తెలిపారు. 50వేల కన్నా తక్కువ ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు ధూప దీప నైవేద్యం కింద ఇచ్చే మొత్తాన్ని నెలకు రూ.5వేల నుంచి పదివేలకు పెంచుతున్నట్లు తెలిపారు. వైదిక ఆగమన శాస్త్ర సంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వాతంత్ర ప్రతిపత్తి, తిరుపతి, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతకు మూలాధరాలైన వెయ్యికాళ్ల మండపం వంటి చారిత్రక కట్టడాలను పునరుద్దరిస్తామన్నారు. పురోహితులను, వంట బ్రాహ్మణులను కులవృత్తిగా గుర్తిస్తామన్నారు. బ్రాహ్మణ కార్పోరేషన్, బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని బలోపేతం చేస్తామన్నారు. తిరుపతితో సహా అన్ని దేవాలయాల్లో పూజారితో పాటు ఒక బ్రాహ్మణుడికి ట్రస్టు బోర్డు సభ్యులుగా అపాయింట్ చేస్తామన్నారు. బ్రాహ్మణులు అపర కర్మ చేసుకోవడానికి ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం కట్టించి ఇస్తామన్నారు. వేద విద్య అభ్యసించిన నిరుద్యోగులకు యువగళం కింద రూ.3వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. రాయలసీమ అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ కొనసాగుతుందన్నారు. తాగునీరు, సాగునీరు, విద్య, వైద్య సదుపాయాల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పిస్తామని హార్టికల్చర్ హబ్‌గా విత్తనాల రాజధానిగా రాయలసీమను తీర్చిదిద్దుతామనఅ్రు. టీడీపీప ప్రభుత్వం వచ్చిన వెంటనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ పంపిణీ విధానాన్ని సమీక్షించి పౌరసరఫరాల వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. ఫీజురీయంబర్స్‌మెంటు సంబంధంచి ఎయిడెడ్ కాలేజీలు, ప్రైవేటు పీజీ విద్యార్థులకు ఫీరీయింబర్స్‌మెంటు పునరుద్దరిస్తామన్నారు. కాలేజీలకే రుసుం చెల్లించి సర్టిఫికెట్లు విద్యార్థులకు చిక్కులు లేకుండా చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా సమగ్రమైన ఇసుకవిధానం తెస్తామ్నన్నారు. కేజీ నుండి పీజీ సిలబస్‌ను రివ్యూ చేస్తామన్నారు. రాష్ట్రంలో అనక స్కూళ్లు మూతబడడానికి కారణమైన జీవో 117 రద్దు చేసి మూతబడిన పాఠశాలల పునఃప్రారంభం అంబేద్కర్ విదేశీవిద్య పథకం పునరుద్దరణ చేస్తామని తెలిపారు. ఉజ్వల భవిష్యత్తు పట్ల ఆశావహులు ముఖ్యంగా పేదలు ఆశలు నెరవేరడానికి తగు అవకాశాలు కల్పించే శీఘ్రతర సమగ్ర ఆర్థిక అభివృద్ధికి పటిష్టమైన విధానాలను టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తుందని తద్వారా సంపద సృష్టితోసంక్షేమ పథకాల విస్తృత అమలుకు పటిష్టం చేస్తామన్నారు. విజన్ 2047 ప్రణాళిక ద్వారా వికసిత భారత్ నిర్మాణానికి చేపడుతున్న పలు చర్యలను రాష్ట్రంలో కూడా అమలు చేసి వివిధ చర్యలు చేపడతామని తెలిపారు.

**అత్యధిక సంఖ్యలో టీడీపీలో చేరికలు**

కడప నగరం 41వ డివిజను కమల్‌ప్యాన్సీ సోర్సు సమీపంలో శనివారం స్థానికులు అత్యధిక సంఖ్యలో టీడీపీలో చేరారు.వారికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వాలని టీడీపీ అభ్యర్థి మాధవీరెడ్డిని గెలిపి చాలని కోరారు. 29, 30 డవిజన్‌కు సంబంధించి జియావుద్దీన్, మహ్మద్‌జహీర్ వల్లి, 31వ డివిజన్‌లో నయాన్, సురేష్, జిలానీ బాషా, 41వ డివిజనులో అష్టల్, గౌస్, రెహ్మాన్, అప్సర్, రాజగోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

**టీడీపీలో చేరిక**

కడప నగరం టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి నివాసంలో వైసీపీకి చెందిన బండి ప్రతాప్, మాజీ కౌన్సిలరు నెల్లూరు నిర్మల, సాంబయ్య టీడీపీలో చేరారు. వారిని మాధవీరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. నరసింహులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుబ్బరాయుడు, ఆంజనేయులు జిల్లా బలిజ సంఘం ఉపాధ్యక్షుడు సాంబయ్య, పాల్గొన్నారు.

**44వ డివిజన్‌లో...**

కడప నగరం 44వ డివిజన్ కాగితాలపెంటలో మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ ఖాజా ఆధ్వర్యంలో జలీల్ మిత్ర బృందం, రఫి, అల్తాఫ్, అంజద్, రఫీఉద్దీన్, రెహ్మతుల్లా టీడీపీలో చేరారు. వారికి మాధవీరెడ్డి కండవా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**41వ డివిజనులో ఘర్షణ**

కడప నగరం 41వ డివిజనులో రోడ్‌షో జరుగుతునన సందర్భంలో వైసీపీ నాయకులు అడ్డుకోవడంతో వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు వచ్చి ఇరువర్గాలకు శాంతింపజేశారు.



మాధవీరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 44వ డివిజన్ ప్రజలు



టీడీపీలో చేరిన వైసీపీ నాయకుడు, మాజీ కౌన్సిలర్

## పెండ్లిమర్రి నూతన ఎస్ఐగా హరిప్రసాద్



ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన హరిప్రసాద్

పెండ్లిమర్రి, మే 4: పెండ్లిమర్రి నూతన ఎస్ఐగా హరిప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ సునీల్ కుమార్‌రెడ్డి సస్పెండ్ కావడంతో ముద్దనూరులో పనిచేస్తున్న హరిప్రసాద్ బదిలీపై పెండ్లిమర్రి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. రాబోయే ఎన్నికల్లో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎక్కడైనా ఘర్షణలకు పాల్పడితే చట్టబద్ధమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కావున పోలీసులకు తోడ్పడాలన్నారు.

## ఇంటింటి ప్రచారంలో భారతి

పులివెందుల, మే 4: పులివెందుల మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి భారతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం ఉదయం ఇస్లాంపురంలో ఇంటింటికీ వెళ్లి వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రచారంలో పలువురు మహిళలు తమకు పింఛన్ ఇప్పించాలని, ఇళ్లపట్టా ఇప్పించాలని, రేషన్ కార్డులేదని ఇలా తమ సమస్యలను ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్‌చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేశ్‌ను కలిసిన దుర్గాప్రసాద్



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను కలిసిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్

కడప (ఎర్రముక్కపల్లె), మే 4 :రాజంపేటలో టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేశ్‌ను ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి సుధా దుర్గాప్రసాద్ కలిశారు. జిల్లా రాజకీయాలపై మాట్లాడారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ జిల్లాలో టీడీపీ విజయానికి కృషి చేయాలని టీడీపీ విజయమే లక్ష్యంగా నాయకులందరినీ సమన్వయం చేసి పనిచేయాలని సూచించారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం

సీకేదిన్నె, మే 4: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ ఎల్.సుధాకర్ తెలిపారు. ఎస్పీ సిద్ధార్థ కౌశ్యల్ ఆదేశాల మేరకు చింతకొమ్మదిన్నె మండలం ఇప్పెంట గ్రామంలో శనివారం పోలీసు కవాతు నిర్వహించారు.

## వేంపల్లెలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



వేంపల్లె బిడాలమిట్టలో టీడీపీలో చేరిన ముస్లిం యువకులు

వేంపల్లె, మే 4: వేంపల్లె బిడాలమిట్టలో వైసీపీలో చేరిన పలువురు ముస్లిం యువకులు తిరిగి టీడీపీలో చేరారు. ఓటరు స్లిప్పులు ఇస్తున్న చోటికి వెళ్లగా అప్పుడే ప్రచారానికి వచ్చిన వైసీపీ నాయకులు వారి అనుమతి లేకుండానే కండువాలు వేసి వైసీపీలో చేరినట్లు ప్రకటించారని టీడీపీ మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, టీడీపీ మండల మాజీ కార్యదర్శి మల్లంగి పాపిరెడ్డి తెలిపారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ముస్లిం యువకులు షేక్ మాబాష, సయ్యద్ బాబా ఫకృద్దీన్, షేక్ బాష, షేక్ అబ్దుల్, ముని మహీంద్రరాజు, షేక్ అల్లా వలి, షేక్ దర్బార్ బాష తదితరులు టీడీపీలో చేరారు. తాము వైసీపీలోకి ఇష్టపూర్వకంగా చేరలేదని, టీడీపీలో కొనసాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కమలాపురం రూరల్, మే 4 : ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని సీఐ రామక్రిష్ణరెడ్డి అన్నారు శనివారం కోగటం, సంబటూరు గ్రామంలో ఎస్ఐ రుషికేశవరెడ్డి ఆధ్వర్యంలోపోలీసు కవాతు నిర్వహించారు.

# కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబుతోనే జిల్లాకు మహర్దశ




పోట్లదుర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న భూపేష్‌రెడ్డి, సీఎం సురేష్‌నాయుడు... ముద్దనూరు: బొందలకుంటలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

**● టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి**

కడప(ఆంధ్రజ్యోతి), మే 4 : దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మోదీ ప్రధానమంత్రి కావాలి, రాష్ట్రం నిలదొక్కుకోవాలంటే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కడప పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎర్రగుంట్ల మండలంలోని పోట్లదుర్తిలో టీడీపీ రాష్ట్ర నేత సీఎం సురేష్‌నాయుడు, ముద్దనూరు మండలంలో భూపేష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి పలు కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, రైతులు ఇలా సకల జనులకు మేలు చేసేందుకే మేనిఫెస్టో రూపొందించారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే రైతులకు ఏడాదికి రూ. 20వేలు, 18ఏళ్ల నిండిన మహిళలకు నెలకు రూ.1500, చదువుకునే పిల్లలు కుటుంబంలో ఎంతమంది ఉన్న ఒక్కొక్కరికి రూ.15000, పేద కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, బీసీలకు ప్రత్యేక చట్టం, ఇలా సమాజంలోని అందరికి న్యాయం చేసేలా మేనిఫెస్టో రూపొందించారన్నారు.

**టీడీపీలే చేరిక** : జమ్మలమడుగు నియోజకవర్గంలోని ముద్దనూరు మండలం బొందలకుంటలో భూపేష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామ సర్పంచు బసవయ్య ఆధ్వర్యంలో 70కుటుంబాలవారు వైసీపీ నుంచి ఎన్డీయే కూటమిలో చేరారు. వీరిని భూపేష్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో పార్లమెంట్ సైకిల్‌కు, అసెంబ్లీకి కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

## పులివెందులలో వైసీపీకి భారీ షాక్



టీడీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి

పులివెందుల టౌన్, మే 4: ఎన్నికలు సమీపిస్తున్న వేళ పులివెందుల పట్టణంలో పది కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరంతా రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని చౌడమ్మ వీధికి చెందిన వారు. కూటమి అభ్యర్థి బీటెక్ రవి వీరందరికి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీలో చేరే ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీకి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారు పాలెం సుబ్బారెడ్డి, పాలెం కేశవరెడ్డి, పాలెం సుమంత్‌రెడ్డి, రవికుమార్, ఇమాం బాష, మంజునాథ, సాదిక్ బాష, శ్రీనివాసులు, పోతిరెడ్డి, ఉమేష్‌తో పాటు పలు కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాష, ఖాసీం, అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రైతులకు మేలు : బీటెక్ రవి



సింహాద్రిపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీటెక్ రవి

సింహాద్రిపురం, మే4: టీడీపీ ప్రభుత్వం వస్తేనే రైతులకు మేలు జరుగుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి పేర్కొన్నారు. శనివారం సింహాద్రిపురంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుడ్డయ్యపాళెం బస్టాండు సర్కిల్‌లో ప్రచార రథంపై ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి రైతులకు, చేనేతలకు, ఎస్సీ, బీసీలకు చేసిన అన్యాయం, మోసం గురించి వివరించారు. నిత్యావసర సరుకులు, మద్యం ధరలు, విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నుంచి వైసీపీ ప్రభుత్వం కోట్లు గడించిందన్నారు. జగన్ రెడ్డి రైతులకు అందాల్సిన పంటల బీమాను ఎత్తివేసి రైతులకు తీరని నష్టం వాటిల్లేలా చేశారన్నారు. మన ప్రభుత్వం వస్తే రైతులకు పాత పద్ధతిలోనే పంటల బీమా వచ్చేలా చేస్తామన్నారు. రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, 80 శాతం సబ్సిడీతో పొలాలకు వేసుకునే కంచె జాలరీ, మెటీరియల్ ఇప్పిస్తామన్నారు. పులివెందుల నియోజకవర్గంలో సింహాద్రిపురం మండలం పైడిపాళెం బూత్ నుంచి ఎన్నికల కౌంటింగ్ మొదలవుతుంది కాబట్టి కౌంటింగ్ మొదలైన వెంటనే టీడీపీ అభ్యర్థులు ఆధిక్యతతో ఉన్నారనే ఫలితాలు వచ్చేలా మన మండల ఓటర్లు సైకిలు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తినని, మీ మనిషిగా గుర్తించాలన్నారు. సింహాద్రిపురం మండలం అభివృద్ధిలో అన్నివిధాలా ముందుకు తీసుకెళ్లేందుకు శాయశక్తులా కృషి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి సతీమణి లతారెడ్డి, కుమారుడు రామ్‌రెడ్డి, బీటెక్ రవి సోదరులు మారెడ్డి జయభరత్‌రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ సీనియర్ నేత అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషన్‌రెడ్డి టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే ధ్యేయం: సీఐ



వేముల మండలంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

వేముల, మే 4: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే తమ ధ్యేయమని ఆర్కేవ్యాలీ సీఐ గోవింద్‌రెడ్డి అన్నారు. శనివారం ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశానుసారం వేముల మండలం ఆర్కేవ్యాలీ సీఐ గోవిందరెడ్డి, డీటీఆర్‌టీ ఇన్‌స్పెక్టర్ రాజా ప్రభాకర్ ఆధ్వర్యంలో మండలంలోని క్రిటికల్ గ్రామాలైన మబ్బుచింతలపల్లె, వేముల, పెద్దజూటూరు, చింతలజూటూరు, నారేపల్లె గ్రామాలలో స్పెషల్ పార్టీ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో ఉన్న భయాందోళనను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని భరోసా కల్పించారు. ఈ మేరకు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ప్రతి వ్యక్తికి ఉందన్నారు. సమాజానికి మేలు జరగాలంటే ఓటు ద్వారా సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. మన ఒక్కరి ఓటుతో ఏమవుతుందిలే అనే నిర్లక్ష్యం ఎవరిలోనూ ఉండరాదని పేర్కొన్నారు. కావున ప్ర శాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, పోలింగ్ బూత్‌ల వద్ద ఎవరైనా అల్లర్లు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ధనుంజయుడు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

● 112 కుటుంబాలు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా సమక్షంలో పార్టీలో చేరిక

చెన్నూరు, మే 4: చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. శనివారం చెన్నూరు నారాయణరెడ్డిగారి వీధిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పెడబల్లె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో పలు కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని రకాల ధరలూ పెరిగాయన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చేవరకు ప్రతి నెలా 3వేలు నిరుద్యోగ భృతి, యువగళంలో చెప్పినట్లుగా 20లక్షల ఉద్యోగాలు ఖచ్చితంగా ఇస్తారన్నారు. అందుకే టీడీపీని ఆదరించాలన్నారు. కమలాపురం నియోజకవర్గంలో సైకిలు గుర్తుకు ఓటు వేసి చైతన్యరెడ్డిని గెలిపించాలని కోరారు.

### 112 కుటుంబాలు టీడీపీలో చేరిక

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పెడబల్లె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నేత పుత్తా సమక్షంలో ఆయనతో పాటు 112 కుటుంబాలవారు టీడీపీలో చేరారు. వారికి పుత్తా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో చెన్నూరు నుంచి 52 కుటుంబాలు, కొండపేట నుండి 10, రుద్రభారతిపేట నుండి 50 కుటుంబాలు యువత కండువా వేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కన్వీనరు విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివారెడ్డి, జిల్లా బలిజ సంఘం నేత ఆకుల ప్రసాద్‌బాబు, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రామకోటిరెడ్డి, క్లస్టరు ఇన్‌చార్జ్ బుజ్జన్న, పట్టణ అధ్యక్షుడు ఆకుల చలపతి, బత్తిన వీరభద్రారెడ్డి, కేసు వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

### సమగ్రాభివృద్ధికి టీడీపీని గెలిపించండి

సమగ్రాభివృద్ధికి టీడీపీని గెలిపించాలని టీడీపీ అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి సతీమణి శ్రీచైతన్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సతీమణి పుత్తా సరళమ్మ ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని ఓబులంపల్లె, నజీర్ బేగ్‌పల్లె, గుర్రంపాడు హరిజనవాడ తదితర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముండ్ల శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యాలయపు కార్యదర్శి షక్ ముక్తియార్,టీడీ పీ సీనియర్‌నేతలు రఘు, వేణు, మల్లేశ్, జి.సుబ్బరాయుడు, విజయ్, ఇలియాస్, గంగాధర్, హరీంద్రారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

**సీకేదిన్నె:** టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలపల్లె పంచాయతీ మాజీ ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు 30 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం చంద్రబాబునాయుడి సారధ్యం రాష్ట్రానికి ఎంతో అవసరమని ప్రజలు ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు అందించే సత్తా చంద్రబాబుకు ఉందని, మహిళలకు సంక్షే మం, పథకాలు చేపట్టడంలో చంద్రబాబు అందరికంటే ముందుంటారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఎంతమంది పిల్లలు చదువుతున్నా అం తమందికి అమ్మఒడి, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, రైతుకు పెట్టుబడి నిధి కింద సంవత్సరానికి రూ.20 వేలు, వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలకు పెంపు ఏప్రిల్ నుండే అమలు చేయడం, వికలాంగులకు రూ.6 వేలు పింఛన్ అందించడం జరుగుతుందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ వారికి 50 ఏళ్లకే పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు చంద్రబాబుపై నమ్మకంతో ఎన్నికలు ఎప్పుడు జరిగినా గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తా అల్లుడు యశ్వంత్‌రెడ్డి, కుమార్తె దివ్య, టీడీపీ నాయకులు క్రిష్ణారెడ్డి, క్రిష్ణకిశోర్‌రెడ్డి, మోహన్‌బాబు, వీరకుమార్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.





వీఎన్‌పల్లెలో పుత్తా కృష్ణచైతన్య సమక్షంలో టీడీపీలో చేరిన అనిమల గ్రామస్థులు, పెండ్లిమర్రిలో పార్టీలో చేరిన వారితో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి

**పెండ్లిమర్రి:** మండలంలోని వెల్లటూరు, నాగయ్యపల్లె గ్రామాలకు చెందిన 55 కుటుంబాలు శనివారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి నరసింహారెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో మోసపోయాని తిరిగి రాష్ట్ర అభివృద్ధి చెందాలన్న, పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న అదే మన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని నమ్మి టీడీపీలో చేరామన్నారు. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా, కమలాపురం ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణచైతన్యరెడ్డిని గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నన్నేసాబ్, దాన సాహెబ్, మనసాయం, మదర్‌వల్లి, ఇస్మాయిల్, ప్రకాష్‌రెడ్డి, సురేష్, కళ్యాణ్, నాగార్జున, ఎల్లయ్య, ప్రకాష్, రవి పాల్గొన్నారు.

**వీరపునాయునిపల్లె:** మండలంలోని అనిమల గ్రామంలో శనివారం వైసీపీ నుంచి టీడీపీలో 20 కుటుంబాలు చేరినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. గ్రామంలో వైసీపీ నేత సాయినాథ్‌శర్మ అనుచరులు కాసిం జనార్దన, గోపిసుదర్శన్, నరసిహులు, ఓబులేసు, మధులతో పాటు 20 కుటుంబాలు మండల టీడీపీ కన్వీనర్ భైరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, సంగమేశ్వర ఆలయం మాజీ చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యకుమార్‌రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థంపుచ్చుకున్నారు. పలువురు మాట్లాడుతూ అనిమల గ్రామంలో టీడీపీ ఖాళీ అయిందని వైసీపీ నాయకులు సొంతపత్రికలో వార్తలు వేసుకోవడం సమంజసం కాదన్నారు. టీడీపీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ నాయకులు చౌకబారుమాటలు మానుకోవాలని హితవు పలికారు.

# పకడ్బందీగా హోం ఓటింగ్

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

రామాపురం, మే 4: జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ అధికారులకు సూచించారు. శనివారం రామాపురం మండలం నల్లగుట్టపల్లెలో హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు, 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లకు ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ఈ నేపథ్యంలో హోం ఓటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. హోం ఓటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది ఈసీ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని పలు సూచనలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ రామాపురం మండలం మేదరపల్లె చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేసి అక్కడి రిజిస్టర్‌ను పరిశీలించారు. తనిఖీ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకుని వెళుతున్నట్లు సమాచారం ఉంటే సంబంధిత అధికారులు లేదా పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద నిత్యం అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అక్కడి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి వద్దే ఓటు వేసిన 105 ఏళ్ల వెంకటరమణ

మదనపల్లె టౌన్, మే 4: మదనపల్లె మండలం చిప్పిలిలో 105 ఏళ్ల అప్పలగారి వెంకటరమణ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన హోమ్ ఓటు విధానంలో శనివారం ప్రిసైడింగ్ అధికారి ఎంపీడీవో భానుప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని 10 మంది వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓట్లు వేశారు. వీరిలో చిప్పిలి గ్రామానికి చెందిన వెంకటరమణ (105) బ్యాలెట్ పేపర్‌లో ఓటు వేసి బాక్సులో వేశారు. స్వాతంత్ర్యం వచ్చాక అన్ని సార్లు ఓటు వేసినట్లు వెంకటరమణ సంతోషం వ్యక్తం చేశారు.



చిప్పిలి గ్రామంలో ఇంట్లోనే ఓటు వేసిన 105 ఏళ్ల వెంకటరమణ

# మోదీ పర్యటనపై ఎస్పీజీ బృందం అధ్యయనం

● బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

కలికిరి, మే 4: కలికిరిలో ఈనెల 8న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా ఢిల్లీ నుంచి వచ్చిన స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూపు (ఎస్పీజీ) హెలీప్యాడ్ ఏర్పాటు చేసే స్థలాలు, బహిరంగ సభా ప్రాంగణం, హెలీప్యాడ్ నుంచి రాకపోకలు, వాహనాల పార్కింగ్, సభలోకి ప్రవేశించడానికి వివిధ ద్వారాలు తదితర అంశాలపై సుదీర్ఘ అధ్యయనం చేసింది. ఎస్పీజీ ఎస్పీ అజయ్ సింగ్ బృందంతో జిల్లా ఎస్పీ కృష్ణా రావు, డీఎస్పీ మహబూబ్ బాషా, కలికిరి సీఐ మోహన్, ఏపీఎస్పీ ఎస్ఐ శ్రీనివాసులు, ఆర్డీవో హరిప్రసాద్, తహసీల్దారు విజయకుమారి, ఆర్‌అండ్‌బీ ఇంజనీర్లతో పాటు బెంగళూరు సెంట్రల్ బీజేపీ ఎంపీ, మోదీ సభ ఇన్‌చార్జి పి.సి.మోహన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ చర్చలు జరిపారు. ప్రధానితో పాటు టీడీపీ నేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు కూడా సభలో పాల్గొంటున్న విషయం తెలిసిందే. హెలీప్యాడ్ వద్ద డబుల్ బారికేడింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా ఎస్పీజీ ఎస్పీ సూచించారు. అక్కడ వీవీఐపీ, వీఐపీ, జనరల్ వీఐపీలకు విడివిడిగా ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సైనిక్ స్కూల్‌కు ఈశాన్యం వైపున హెలీప్యాడ్‌లు ఏర్పాటు చేయడానికి ఎస్పీజీ అనుమతించింది. ఆదివారం నుంచి వీటి పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. హెలీప్యాడ్ నుంచి బహిరంగ సభకు వెళ్లే దారిని నిశితంగా పరిశీలించారు. అనంతరం బహిరంగ సభా ప్రాంగణంలో చేయాల్సిన ఏర్పాట్ల గురించి దాదాపు రెండు గంటలసేపు సమీక్షించారు. సభకు రావలసిన జనాలను ఎక్కడెక్కడ అనుమతించాలన్న దానిపై ఒక నిర్ణయానికి వచ్చారు. కనీసం లక్ష మందికి సరిపడా రూఫింగ్, కుర్చీలు వేయాలని అభిప్రాయపడ్డారు. తాగునీరు, వైద్య సదుపాయాలకు ప్రత్యేక ఏర్పాట్లుండాలని సూచించారు. ప్రొటోకాల్ మేరకు ప్రధాని కోసం అవసరమైన భద్రతా ఏర్పాట్లు, సదుపాయాల గురించి నిర్దిష్ట ప్రమాణాలను పాటించాలని చెప్పారు. కాగా ప్రధాని సభ భద్రతా నిర్వహణ కోసం పలు జిల్లాల నుంచి మూడు వేల మంది పోలీసులను తరలించనున్నారు.

### ప్రతిష్ఠాత్మకంగా బహిరంగ సభ

ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు బీజేపీ కీలక నాయకులు శనివారం స్థానికంగా ఒక కల్యాణ మండపంలో ఆంతరంగిక సమావేశం నిర్వహించారు. ప్రధాని సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించడం, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇప్పటి వరకూ పార్టీ పరంగా చేపట్టిన చర్యలు, టీడీపీ, జనసేనతో సమన్వయం చేసుకోవడంలో పురోగతి అనే మూడు అంశాలపై వీరు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నవీన్‌కుమార్ రెడ్డి, నెల్లూరు డీసీఎంఎస్ చైర్మన్ సుమంత్ రెడ్డి బీజేపీలో చేరారు. వీరిద్దరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సమావేశంలో ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి, బెంగళూరు సెంట్రల్ ఎంపీ, ప్రధాని సభ ఇన్‌చార్జి పి.సి.మోహన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మధుకర్, అఖిల భారత జాయింట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శివప్రకాష్, జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు భానుప్రకాష్ రెడ్డి, కోలా ఆనంద్, రాజంపేట ఎన్నికల ఇన్‌చార్జి సురేష్ రెడ్డి, చంద్రమౌళి, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేశ్‌నాయుడు, పీలేరు అసెంబ్లీ ఇన్‌చార్జి పొత్తూరి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి గుణశేఖర్ పాల్గొన్నారు.



ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న ఎస్పీజీ బృందం





## ఐదేళ్ల ఇంటిగ్రేడెడ్ ఎంఎస్సీ పరీక్ష ఫలితాల విడుదల

కడప(ఎర్రముక్కపల్లె), మే 4: వైవీయూ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ పరీక్ష ఫలితాలను వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్, రిజస్ట్రార్ వైపీ వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఈశ్వర్‌రెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ అండ్ బయోమెట్రిక్స్ ఎర్త్‌సైన్స్ పరీక్షలు జనవరిలో జరిగాయన్నారు. ఎర్త్ సైన్స్ మొదటి సెమిస్టరులో 86.67 శాతం, మూడో సెమిస్టరులో వంద శాతం, ఐదో సెమిస్టరులో వందశాతం, ఏడో సెమిస్టరులో వంద శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఐదేళ్ల ఎంఎస్సీ బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్‌ఫర్మేటిక్ పరీక్షల్లో మొదటి సెమిస్టరులో 92 శాతం, 3, 5 సెమిస్టరులో వందశాతం, ఏడో సెమిస్టరులో 82.35 శాతం ఫలితాలు వచ్చాయన్నారు.

## ఎద్దులబండిని ఢీకొని వ్యక్తికి గాయాలు

కమలాపురం రూరల్, మే 4: కడప - తాడిపత్రి ప్రధాన రహదారి అమరావతి కళ్యాణ మండపం వద్ద వల్లూరు మండలం పైడికాల్వ గ్రామానికి చెందిన వ్యక్తి ఎడ్ల బండిని ఢీకొని గాయాలపాలయ్యాడు. ఈయన భారతి సిమెంటు పరిశ్రమలో పనిచేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. రోజువారి విధులకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని గమనించక ముందు వైపు వెళుతున్న ఇసుక బండిని ఢీకొట్టారు. దీంతో ఆ వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు.

## ఈవీఎంల పనితీరును పరిశీలించిన కలెక్టర్

ప్రొద్దుటూరురు, మే 4: ప్రొద్దుటూరులోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో భద్రపరిచిన ఈవీఎంల పనితీరును కలెక్టర్ విజయరామరాజు శనివారం పరిశీలించారు. సాంకేతిక నిపుణులతో ఈవీఎంలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్య రాకుండా వాటిని సరైన పద్ధతిలో ఉంచాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.



ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్

# ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి

● జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిశోర్





అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్‌కిశోర్

రాయచోటి (కలెక్టరేట్), మే 4: ఈవీఎంల రెండవ సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిశోర్ తెలిపారు. శనివారం రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి 2వ సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్, ఎన్నికల అబ్జర్వర్లు ఓంప్రకాశ్ బంకర్, ఎస్‌జీమూన్‌లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి 2వ సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో సత్యనారాయణ, డ్వామా పీడీ మద్దిలేటి, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు

జిల్లాలోని నియోజకవర్గాలు, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 5, 6వ తేదీల్లో జిల్లాలోని నియోజకవర్గాలు, జిల్లా కేంద్రంలో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్‌ను ఓటరుగా నమోదై ఎన్నికల విధుల్లో పాల్గొంటూ దరఖాస్తు చేసుకున్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఓటు కలిగిన వారందరూ ఆయా నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో అలాగే ఇతర జిల్లాలో ఓటు కలిగిన వారు జిల్లా కేంద్రంలో ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు.

# యువత ఓటుతోనే వైసీపీకి బుద్ధి చెప్పండి

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప(ఎర్రముక్కపల్లె), మే 4: యువత ఓటుతో వైసీపీకి బుద్ధి చెప్పాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కడప నగరం బృందావన కాలనీలో తెలుగుయువత నగర అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన తెలుగుయువత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటూ టీడీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవీరెడ్డికి యువత ఓట్లు వేసి వేయించి మెజార్టీ గెలిపిచాలని అన్నారు. అధికారంలోకి వచ్చాక కడప నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు. నగరంలో ఉన్న యువతకు కొప్పర్తి పరిసర ప్రాంతాల్లో వందల సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి కల్పిస్తావన్నారు. నగరం ఐదు సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని నగరంలో కొంత మంది నగరాన్ని దోచుకుని వేల కోట్లు సంపాదించుకున్నారని విమర్శించారు. మంచినీటి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప నియోజకవర్గం పరిశీలకులు కుసుమకుమారి, టీడీపీ నాయకులు శివకొండారెడ్డి, ఆర్ఎస్‌ఎయు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి, జనసేన నాయకులు తుంగా రమణయ్య, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి జియావుద్దీన్, జనసేన రాష్ట్ర కార్యదర్శి సాయి, కళ్యాణ్, రాజు, చక్రి, సునీల్, వెంకటరమణ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.





మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

### ఈతకు వెళ్లి యువకుడు మృతి

బ్రహ్మంగారిమఠం, మే 4: మండలంలోని పెద్దిరాజుపల్లె గ్రామానికి చెందిన సుంకర వెంకటరమణ కుమారుడు వినోద్ (23) మధ్యాహ్నం గ్రామ సమీప పొలంలో ఉన్న బావిలోకి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించినట్లు కుటుంబ సభ్యులు వెంకటరమణ తెలిపారు. విష యం తెలుసుకున్న పుట్టా ఆనంద్ యాదవ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

### మద్యం దుకాణాలు తనిఖీ

కడప(క్రైం), మే 4: జిల్లాలోని ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్లను కర్నూలు ఎక్సైజ్ కమిషనరు బి.శ్రీలత శనివారం తనిఖీలు నిర్వహించారు. కడప నగరంతో పాటు ప్రొద్దుటూరు పరిధిలోని ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్లను పరిశీలించడంతో పాటు స్టాకు రిజిస్టరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహేశ్‌కుమార్, డిపో మేనేజరు, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కడప
అన్నమయ్య
ఆదివారం 5 మే 2024

# జన కేతనం

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com



నిరుపయోగంగా మారిన పైపులైను

## నినువీడని నీడను నేను...

### అమ్మో.. ఫోన్ కాల్




మైదుకూరు, మే 4: ఎన్నికల ప్రచారంతో చేతిలో ఫోన్‌తో చికాకే. చీటికి మాటికి రాజకీయ నేతలు, పోటీలో ఉన్న అభ్యర్థుల ఫోన్ కాల్స్, రికార్డెడ్ వాయిస్‌తో విసిగిస్తున్నారు. ఎన్నికల్లో సామాజిక మాధ్యమాల ద్వారా ప్రధాన పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల ప్రచారం కూడా వస్తోంది. ఉదయం నుంచీ రాత్రి వరకు సెల్ ఫోన్లలో వాయిస్ కాల్స్ ద్వారా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నేను ఫలానా పార్టీ అభ్యర్థిని, నా ఎన్నికల గుర్తు ఫలానా అని చెబుతున్నారు. మీకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తా. మీ ఓటు వేసి నన్ను గెలిపించండంటూకొన్ని, మ్యానిఫెస్టోలతో కొన్ని, కులసంఘాలతో మరి కొన్ని ఫోన్లు వస్తున్నాయి. వీటన్నింటికీ తోడుగా మీ నియోజకవర్గంలో ఓటు ఏవరికి వేస్తున్నా రు అంటూ వాయిస్‌కాల్స్ వస్తున్నాయి. చాలా బిజీగా ఉన్నప్పుడూ ఈ ఫోన్స్ వస్తే ఇక అంతే సంగతులు

## గుర్తుంచుకో....

### బీప్ శబ్దం గమనించాలి

ఓటు దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు పాటించాలి



కడప (ఎర్రముక్కపల్లె), మే 4: ఓటర్లు పోలింగ్‌బూత్‌లో ఈవీఎం బటన్ నొక్కి బీప్ మనివచ్చే శబ్దం గమనించాలి. శబ్దం రాకుంటే ఓటు దుర్వినియోగమైనట్లు బావించాలి. ఓటర్లు ఈవీఎం శబ్దంపై దృష్టి కేంద్రీకరించాలి. అనుమానం ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. పోలింగ్‌బూత్‌లో ఉండే ముగ్గురు అధికారుల్లో మొదటి అధికారి మన వివరాలు పరిశీలించి ఒక స్లిప్ ఇస్తారు. రెండో అధికారి ఓటరు సంతకం తీసుకుంటారు. మూడో అధికారి ఓటరు చేతివేలికి ఇంకు మార్కు వేస్తారు. ఈ అధికారి వద్దే ఈవీఎం మాస్టర్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. అది నొక్కినప్పుడే ఈవీఎం యాక్టివేట్ అవుతుం ది. వెంటనే పక్కనే ఉన్న చార్ట్‌లో అభ్యర్థి పేరు, పార్టీ వివరాలు కనిపిస్తాయి. అప్పుడు ఓటరు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. బటన్ నొక్కిన్పుడు శబ్దం రాకపోతే ఓటు పడలేదని అర్థం. ఈవీఎం మానిటర్ కంట్రోల్ యూనిట్ యాక్టివేట్ చేయలేదని అర్థం చేసుకోవాలి. ఇది కూడా రిగ్గింగ్‌లో ఒక భాగమే. వృద్ధులు, కొత్త ఓటర్లు ఇది గమనించకుండా పోలిగ్‌బూత్ నుంచి వెళతారు. తరువాత బూత్‌లో ఉన్న వారు మన ఓటును దుర్వినియోగం చేస్తారు. ఓటు వేయడం మన హక్కు. దానిని జాగ్రత్తగా నిర్వర్తించాలి. ఏమైనా తేడా గుర్తిస్తే మాక్‌పోల్ స్లిప్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలి.

ఊపిరి పోసిన నియోజకవర్గంపైనా


# నిర్లక్ష్యమేలా?

- 'ఒబెరాయ్' హోటల్ ఏమైంది సారూ...? ● పర్యాటక ప్రాంతంలో సమస్యల తిష్ట
- ఐదేళ్లుగా పట్టించుకోని వైసీపీ ● ఓట్ల కోసం మళ్లీ మోసపుచ్చే యత్నం
- జగనా... ! ఇదేనా గండికోట అభివృద్ధి


గండికోటలో ఆగిపోయిన రోప్‌వే పనులు

జమ్మలమడుగు, మే 4: బాహ్య ప్రపంచంలోకి అడుగిడిన జగన్‌కు ఊపిరి ఊదిన నియోజకవర్గం అభివృద్ధిపై కూడా నిర్లక్ష్యమేనా అంటూ పలువురు పర్యాటకులు, స్థానికులు ముఖ్యమంత్రి జగన్ తీరుపై మండిపడుతున్నారు. రాజులేలిన గండికోట చారిత్రాత్మక ప్రదేశం. ఎంతో అభివృద్ధి చెందాల్సిన ప్రాంతంలో జగన్ మార్కు అభివృద్ధి జరిగిందని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. జగన్ మార్క్ అభివృద్ధి అంటే సమస్యల వలయంలో చిక్కుకోవడమేనని విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో పేరుగాంచిన ఒబెరాయ్ హోటల్‌ను గండికోటలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటిస్తూ శంకుస్థాపన చేసినా పనులు ముందుకు సాగకపోవడానికి గల కారణాలు ఎవరికీ అంతుచిక్కడంలేదు. ఇదేనా గండికోట అభివృద్ధి అంటే పలువురు జగన్‌తీరును విమర్శిస్తున్నారు. వివరాల్లోకెళితే....

ఎంతో చారిత్రాత్మక ప్రదేశం గండికోట. గండికోటను అభివృద్ధి చేపట్టాలనే తలంపుతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గండికోట ఉత్సవాలు నిర్వహించడం పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే ఆయన కుమారుడిగా ఆయన చేయగా పూర్తి కాని పనులను ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ పూర్తి చేయకపోగా వాటిపై నిర్లక్ష్యం వహించారు. ఫలితంగా పర్యాటక ప్రాంతంలో సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. 2017లో టీడీపీ ప్రభుత్వం గండికోట ప్రాంతంలో రోడ్లు, అభివృద్ధి చేసి గండికోట ఉత్సవాలు నిర్వహించారు. లోయ పక్కన దాదాపు రూ.7 కోట్లతో రోప్‌వే నిర్మించేందుకు అప్పటి మంత్రి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. తర్వాత కొంతవరకు పనులు జరిగి పిల్లర్స్ వరకు వచ్చేలోపు ప్రభుత్వం మారిపోయింది. అనంతరం వచ్చిన వైసీపీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏరోజూ అభివృద్ధి చేయాలని ఆలోచన వారికి లేకపోవడం దారుణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. జమ్మలమడుగులో ముఖ్యమంత్రి జగన్ సభ ఏర్పాటు చేసి పులివెందుల తర్వాత తనకు జమ్మలమడుగు అని అభివృద్ధి చేస్తానని చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టాక ఐదేళ్లు దాటుతున్నా ఒబేరాయ్ హోటల్ పేరుతో శంకుస్థాపన మాత్రం చేశారు. గండికోట పరిసర ప్రాంతాల్లో నీటి సమస్యలున్నాయి. గ్రామ శివార్లలో మంచి నీటి ట్యాంకు ఉన్నా నిరుపయోగంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. కోట ప్రాంతం నుంచి బయటకు వచ్చి గండికోట కొట్టాలపల్లె వెళ్లే దారిలో కిలోమీటరు దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నట్లు సర్పంచ్ గురుఈశ్వర్ తెలిపారు. నీటి సమస్యపై ప్రస్తుత కలెక్టర్ విజయరామరాజుకు రెండేళ్లగా తెలియజేస్తున్నా సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన వివరించారు. కోట పరిసర ప్రాంతాల్లో కాలం చెల్లిన విద్యుత్తు స్తంభాలు ఉన్నాయని, వాటి స్థానంలో కొత్తవి మార్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. కోట అభివృద్ధి కోసం ఎక్కడైనా సమస్యలున్నచోట మరమ్మతు చేయడానికి పట్టించుకోవడంలేదని ఐదేళ్ల వైసీపీ పాలనలో గండికోట ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని వాపోతున్నారు. అయితే ప్రస్తుతం ఎన్నికలు రావడంతో మళ్లీ ఏదో విధంగా మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడమే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి ఆటలు సాగవని విశ్లేషకులు వివరిస్తున్నా రు. ప్రస్తుతం వైపీకి ఆదరణ లేదని, పర్యాటక కేంద్రంలోని కొందరు ప్రజలు తెలిపారు. కోట ప్రాంగణం ఎదురుగా కత్తుల కోనేరు ఎండిపోయే దిశకు చేరుకుంది. చుట్టూ గోడలు కొన్ని చోట్ల పడిపోయాయని, చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ధాన్యాగారం ఎదురుగా లోయ ప్రాంతం వరకు మంచినీటి ఇబ్బందులున్నాయి. పర్యాటక ప్రాంతానికి వచ్చేవారు వెంట మంచినీటి క్యాన్లు ఎత్తుకుని రావాల్సి వస్తోంది. లేనిచో గండికోటలో కూల్‌డ్రింక్ షాపుల్లో నీళ్లు కొనుగోలు చేసి పర్యాటకులు దాహం తీర్చుకుంటున్నారు.




# పండుటాకులే పావులుగా 'జగన్నాటకం'

- వివపక్షాలపై పగ.. పండుటాకులకు సెగ
- ఇంటింటా పింఛన్ల పంపిణీకి సర్కారు మోకాలడ్డు
- అవ్వాతాతలు బ్యాంకుల్లో బాధలు పడేలా చేయాలనే...!


బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్న పింఛన్ దారులు

సుండుపల్లె, మే4: పండుటాకులే పావులుగా వైసీపీ సర్కారు 'జగన్నాటకం' ఆడిస్తోంది. ఇంటి వద్దకు వచ్చి పించన్లు ఇవ్వనియకుండా అడ్డుకోవడంతో వృద్ధులకు వైసీపీ సర్కారు కుయుక్తులు తేటతెల్లం అవుతున్నాయి. ఒకటి, రెండు కిలో మీటర్ల దూరంలో ఉంటే సచివాలయాలకు పోలేని వృద్ధులు పది నుంచి 20 కిలో మీటర్ల దూరంలో ఉండే బ్యాంకులకు ఎలా వెల్లగలరని పలువురు వృద్ధులు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ కుయుక్తులతో ముందెన్నడూ లేని బాధలు పడుతున్నారు. ఇళ్లకే వచ్చి పింఛను ఇచ్చే వీలున్నా ప్రభుత్వం బ్యాంకులు, సచివాలయాల చుట్టూ తిప్పించేందుకు కుట్ర పన్నింది. విపక్షాల తీరువల్లే ఇబ్బందులొచ్చాయని నమ్మించేందుకు శతవిధాలా యత్నిస్తోంది. ఇదంతా జగన్ ఆడిస్తున్న నాటకమేనని పండులాకులు ఇప్పటికే గుర్తించారు. సుండుపల్లె మండల వ్యాప్తంగా 1909 మంది పలు రకాల పింఛన్లు తీసుకునే లబ్ధిదారులున్నారు. ఎన్నికల సమయంలో మాకే ఎందుకు ఇన్ని కష్టాలని వాపోతున్నారు. పింఛను సొమ్ము కోసం ఈ ఎండలో ఎక్కడెక్కడకు తిరగాలోనని ఆందోళన చెందుతున్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఉన్నతాధికారుల తీరు అంతా జగన్నాటకంగానే కనిపిస్తోంది. గత నెలలో మండుటెండలో పింఛన్లు అందుకోవడానికి సచివాలయానికి వెళ్లి పదుల సంఖ్యలో వృద్ధులు ప్రాణాలు కోల్పోయారు. ఆ అనుభవం నుంచి గుణపాఠం నేర్వాల్సింది పోయి అంతకు మించి ఇబ్బదులకు గురిచేసేలా నిర్ణయం తీసుకున్నారు. పాలక పక్షానికి కొమ్ము కాసే ఉన్నతాధికారులు, ఈ పింఛన్ల పంపిణీ విధానం వెనుక వైసీపీ కుట్రలు, కుతంత్రాలు బాహాటంగానే కనిపిస్తున్నా.. వాటిని విపక్షాలపైనే రుద్దుతూ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నారు.

### సాంకేతిక చిక్కులు అదనం

బ్యాంకుల్లో ఖాతాలున్నా చాలా కాలంగా లావాదేవీలు నిర్వహించకపోవడంతో ఆ ఖాతాలు స్తంభించి ఉంటాయి. మొదట వాటిని రెగ్యులరైజ్ చేయించాలి. ఇందుకు ఆధార్, అడ్రస్, పాన్‌కార్డు తదితరాలు సమర్పించి ఈకెవైసీ చేయించుకోవాలి. దీనికంతా మరో నాలుగు రోజుల వరకూ పట్టవచ్చు. ఇంత జరిగినా చివరకు వాటిలో నగదు జమ అవుతుందా లేదోనని లబ్ధిదారులు భయపడుతున్నారు. ఆధార్‌తో అనుసంధానం చేయని ఖాతాలు చాలా వరకు ఉన్నాయి. అవ్వాతాతల దగ్గర పాన్ కార్డులు ఎలా ఉంటాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ మంది దగ్గర ఏటీఎం ఉండడం లేదు. వీరంతా బ్యాంకుకు వెళ్లి ఫారం నింపి ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది. ఏజెన్సీలో రోజంతా బ్యాంకుల దగ్గర పడిగాపులు కాసే గానీ సొమ్ము చేతికి అందే పరిస్థితి లేదు. మండుటెండల్లో ఇలా ఇబ్బందులకు గురిచేయడం తగదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

#### మా శాపం తగులుతుంది జగన్



మమ్మల్ని బ్యాంకుల వద్దకు తిప్పితే మా ఉసురు మీకు తగులుతుంది. ప్రతి నెలా ఇస్తున్న విధంగా మాకు పించన్ పంపిణీ చేయండి. అకౌంట్లో డబ్బు వేస్తామని చెబుతుండడం దౌర్భాగ్యం. ప్రతిపక్ష పార్టీలు సైతం ఇంటి వద్దకే లబ్ధిదారులకు పింఛన్ ఇవ్వాలని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో ఇలా చేస్తే ఎండలకు మా పరిస్థితి ఏమిటి. మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేయండి.

లబ్ధిదారులు రత్నమ్మ, లక్ష్మమ్మ, సిద్ధమ్మ, సుంకర రత్న, నారాయణ

#### తికమకపడుతున్నాము



ఎవరు వచ్చి పించన్ ఇస్తారో అర్థం కావడం లేదు. అసలు పింఛన్ ఇస్తారా లేదా అనేదికూడా డౌట్‌గా ఉంది. అకౌంట్ నుంచి డబ్బు తీసుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. సచివాలయ ఉద్యోగులతోనైనా మాకు ఇంటి వద్దే పించనివ్వండి. ఎన్నికల కోడ్ అములులో ఉంది కాబట్టి ఈ రెండు నెలలు మాకు పింఛన్ అందించండి. ఆ తర్వాత ఎవరు గెలిచినా ఇంటి వద్దకే పింఛన్ పంపించండి.

హఫీజుల్లా, పింఛన్‌దారుడు

## ఇదీ సంగతి...

### నాయకులే... కూలీలు



రాజంపేట, మే4: రాజంపేట ఎన్నికల ప్రచారాల్లో ఒక తమాషా సంఘటన చోటు చేసుకుంది. ప్రధానంగా ఎన్నికల సమయంలో పక్షం రోజుల ముందు నుంచి గ్రామస్థాయి నేతలచే ఆయా వార్డుల్లో ప్రచారం నిర్వహించాలి. పల్లె ప్రాంతాల్లో కూడా అంతే.. ఈ ప్రచారాలకు ఆ ఏరియా నేతలకు ఒక మొత్తం ఇస్తారు. ఆ మొత్తాన్ని ఆ ప్రాంతంలో ఉన్న కార్యకర్తలకు పంచి రోజూవారికి గిట్టుబా టు ఇచ్చి వారితో ప్రచారం చేయించాలి. అయితే ఒక ఏరియాలో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో నలుగురు నాయకులయ్యారు. ఈ సొమ్మును వారు నలుగురు ఎలా పంచుకోవాలో అర్థం కాలేదు.. అంతే... నలుగురు ఒక చోట కూర్చుని తీర్మానం చేసు కున్నారు... నీకూ పని లే... నాకు పనిలే... పైనోళ్లు పెద్దగా పైసలిచ్చేది లేదు.. పోలింగ్ తేదీ దగ్గరపడతా ఉంది.. ఒకపనిచేద్దాం.. మన నలుగురు ఇళ్లల్లో ఎంత మంది ఉంటే అంత మంది ఉదయం లేవగానే ప్రచారాలకు వెళదాం.. మనకిచ్చిన సొమ్ములో రోజు కింత దామాషా ప్రకారం పంచుకుందాం... మనం నాయకులం కాదు.. మనమే కూలీలవతారంలో కార్యకర్తలమవుదాం..... అంటూ నాలుగు రోజులుగా వారి ఇంటి సభ్యులను తలా నలుగురిని తీసుకొచ్చి వారిచేత జెండా పట్టించి, కండువా కప్పి ప్రచారం చేయిస్తున్నారు. ఈ విషయం ఆనోటా.. ఈనోటా పడి ఎన్నికలకు ఇచ్చిన సొమ్మును కూలీల రూపంలో నాయకులే తమ కుటుంబ సభ్యులచే ప్రచారం చేయించి పంచుకుంటున్నారని తెలిసి అందరూ ఫక్కుననవ్వుకుంటున్నారు.

### ప్రచారానికి కౌంట్ డౌన్ ప్రారంభం


- ఇక 7 రోజులే వ్యవధి

కలికిరి, మే 4: ఎన్నికల్లో పోటీ చేస్తున్న అన్ని పార్టీల అభ్యర్థులు తలమునకలుగా ప్రచారంలో వున్న విషయం తెలిసిందే. దీనికి తోడు ఆయా పార్టీలు డీజే సిస్టమ్స్ అమర్చిన ప్రచార రథాలు వీధుల్లో హోరెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటు వంటి ప్రచారాలకు కౌంట్ డౌన్ మొదలైంది. బహిరంగ ప్రచారాలు, సభలకు ఇక కేవలం ఏడు రోజులు మాత్రమే వ్యవధి వుంది. ఈ నెల 13న పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. పోలింగ్‌కు 48 గంటల ముందుగా బహిరంగ ప్రచారాన్ని ముగించాల్సి వుంది. ఈ నెల 11వ తేదీ సాయంకాలానికి అన్ని రకాల బహిరంగ సభలు, ప్రసంగాలు, ఊరేగింపులు, మైకులు పెట్టి ప్రచారాలు చేయడం పూర్తిగా నిషిద్ధం. ఓటర్లను ఆకర్షించడానికి లేదా ప్రభావితం చేయడానికి బహిరంగ ప్రయత్నాలన్నీ పక్కన పెట్టాల్సిందే. ఒక రోజు ముందుగా ఓటర్లు ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాత్మక ఓటింగ్ చేయడానికి ఈ గడువు విధించినట్లు చెపుతారు.

## జగన్ ఫొటో తెచ్చిన తంటా..

## మీ-సేవ సర్టిఫికెట్లు వృథా

- పంటరుణాల రెన్యువల్ కోసం రైతుల తంటాలు



జగన్ ఫొటో ముద్రించిన మీ-సేవ సర్టిఫికెట్ - వృథాగా వున్న సర్టిఫికెట్లు

బి.కొత్తకోట, మే4: ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి వస్తువు పైనా తన ఫొటో ముద్రించుకునే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మీ-సేవ, గ్రామసచివాలయాల్లో ఉపయోగించే సర్టిఫికెట్ల పైన కూడా ఒకటికి రెండుచోట్ల ముద్రించారు. ఆయా కార్యాలయాల్లో కుల,ఆదాయ సర్టిఫికెట్లు రైతులకు 1బి, అడంగల్ తదితర వాటిని ఈ సర్టిఫికెట్ల పైనే ప్రింటు తీసి ఇచ్చేవారు. ఏటా ఏప్రిల్ నుంచి 3నెలల పాటు మీ-సేవ సర్వీసులకు డిమాండ్ వుండడం వలన నిర్వాహకులు ముందస్తుగా తగిన రుసుము చెల్లించి సర్టిఫికెట్లు తెప్పించుకుని నిల్వ ఉంచుకుంటారు. అయితే ఈ ఏడాది ఎన్నికల నేపథ్యంలో జగన్ ఫొటో వున్న వస్తువు ఏదీ వాడరాదని, అసలు కనిపించకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఒకవేళ వాడితే ఉల్లంఘన కిందికి వస్తుందని చెప్పడంతో నిల్వవున్న సర్టిఫికెట్లు ఉపయోగించే వీలు లేకుండా పోయింది. ఫొటోలేని స్టేషనరీకి దరఖాస్తు చేసుకున్నా సకాలంలో అందడంలేదు. గతంలో ఒకరివద్ద నుంచి మరొకరు సర్దుకొని సర్వీసులను అందించేవారు. ఇప్పుడు ఎవరి ఐడీతో వచ్చిన సర్టిఫికెట్లు వారే వినియోగించాల్సి రావడంతో ఆ అవకాశం కూడా మీ-సేవ నిర్వాహకులకు లేకుండా పోయింది. మరో వైపు సచివాలయాల్లోనూ డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా లేకపోవడంతో 1బి కోసం వచ్చిన రైతులను సచివాలయ సిబ్బంది వెనక్కు పంపుతున్నారు. దీంతో బ్యాంకుల్లో గడువు లోగా పంట రుణాలను రెన్యువల్ చేసుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. జగన్ ఫొటో వున్న పాపానికి సర్వీసులు చేయలేక, సర్టిఫికెట్లు వృథా అయ్యాయని మీ-సేవ నిర్వాహకులు వాపోతున్నారు.

## ఫోన్‌పే చేస్తేనే మద్యం - ఇదేమి చోద్యం

- ఉదయం 11 నుంచి సాయంత్రం 6 వరకు డిజిటలైజేషన్
- అబ్కారి నిర్ణయంతో మద్యం ప్రియుల ఆందోళన


ఫోన్‌పే చేస్తున్న మద్యంప్రియుడు


వైన్‌షాపుల ముందు ఏర్పాటు చేసిన నోటీసు బోర్డు

పోరుమామిళ్ల, మే 4: నాలుగేళ్లగా లేని విధానాన్ని కొత్తగా ప్రవేశ పెట్టడంతో మద్యం ప్రియులు ఆందోళన చెందుతు న్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ ఇంత వరకు నేరుగా డబ్బిచ్చి మద్యం కొనుగోలు చేసిన వారు కొత్తగా అబ్కారీ నిర్ణయంతో నేడు ఫోన్‌పే చేసేందుకు బెంబేలెత్తు తున్నారు. మొదట మద్యం తాగిన వ్యక్తి రెండో పర్యాయం మద్యం కొనుగోలులో ఫోన్‌పే చేయబోతూ మత్తులో ఎంత డబ్బు నొక్కుతున్నా తెలియని దుస్థితి. మద్యం ప్రియులకు అబ్కారీ నిర్ణయం ఊహించని షాక్‌నిచ్చింది. గురువారం నుంచి మద్యం అమ్మకాలు డిజిటలైజేషన్ చేయడంతో ఒక్క సారిగా మద్యంప్రియులు అవాక్కయ్యారు. వైన్‌షాపుల వద్దకు డబ్బుతో వెళ్లిన వారికి ఫోన్‌పే చేస్తేనే మద్యం ఇస్తాం, లేదంటే లేదని చెప్పడంతో ఇదేమి చోద్యం అంటూ ఆందోళన చెందుతున్నారు. పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో ప్రభుత్వమే వైన్‌షాపులు ఏర్పాటు చేసి సిబ్బందిని కూడా నియమించింది. మొన్నటి వరకు డబ్బు చెల్లించి మద్యం తాగేవారు. అది కూడా ఒక్కోసారి డబ్బు మద్యానికి లేకపోతే ఇద్దరు జతగా కలిసి క్వార్టర్ మద్యాన్ని కొనుగోలు చేసేవారు. అలాంటిది ఇప్పుడు ఫోన్‌పే ఉంటేనే మద్యం ఇస్తాం, లేదంటే లేదని ఖరాఖండిగా చెప్పడంతో దిక్కుతోచక ఇదెక్కడి న్యాయం అంటూ శాపనార్థాలు పెడుతున్నారు మద్యం ప్రియులు. కూలి పనిచేసుకునే కొందరి వద్ద ఫోన్‌లే ఉండవు. అలాంటిది ఫోన్‌పే ఉంటేనే మద్యం ఇస్తామనడం సమంజసంగా లేదంటూ గొడవ పడిన సందర్భాలూ ఉన్నాయి. మద్యానికి బానిసైన వారు ఎలాగైనా మద్యం సేవించాలన్న ఉద్దేశంతో ఫోన్‌పే ఉన్న వారి వద్దకు వెళ్లి ప్రాధేయపడుతూ అయ్యా.. మీరు ఫోన్‌పే చేస్తే మద్యం ఇస్తారు, మీకు డబ్బు చేతికి ఇస్తాం అనడంతో వారు మీకు ఎలామేం కనిపిస్తున్నాం. మద్యంషాపులకు వచ్చి ఫోన్‌పే చేయాలా, ఎవరైనా చూస్తే మమ్మల్ని కూడా మందుబాబులు అనుకోరా అంటున్నారు. దీంతో ఎటూ పాలుపోని మద్యం ప్రియులు తెలిసిన వారి వద్దకు వెళ్లి ప్రాధేయపడి మద్యం దుకాణాల వద్దకు వారిని పిలిపించుకుని ఫోన్‌పే చేయించుకుని మద్యం కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువ మంది శ్రామికులు ఎవరైనా ఫోన్‌పే ఉన్నవారు మద్యం షాపుల వద్దకు వస్తారేమోనని కాపుకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో వారు తిట్టుకుంటూ వైన్‌షాపుల వద్ద కాపలా కాస్తున్నారు. మరికొందరు ఫోన్‌పే చేస్తాం వందకు ఇంత కమీషన్ ఇస్తావా అంటున్నారని పలువురు మద్యం ప్రియులు వాపోతున్నారు. ఈ విషయమై వైన్‌షాపు నిర్వాహకులను వివరణ కోరగా, డిజిటలైజే షన్ చేశారని, ఫోన్‌పే చేస్తేనే మందు ఇస్తామని నోటీసుబోర్డు ఏర్పాటు చేశారు. కొంత మంది సాధువులు కూడా మద్యానికి అలవాటు పడడంతో ఫోన్‌పే లేక తిట్టుకుంటూ వెళుతున్నారు. దీని వల్ల మద్యం షాపుల వ్యాపారం కూడా 50 శాతానికి తగ్గిందనే చెప్పాలి. ఆర్టీసీ బస్టాండు సమీప ఓ వైన్‌షాపులో రోజూ రూ.2.40 లక్షలు వ్యాపారం జరిగేది. డిజిటలైజేషన్ చేసిన తరువాత సగానికి సగం ఆదాయం తగ్గిపోయిందని అంటున్నారు. మద్యం ప్రియులకు ఈ తిప్పలు ఎన్నాళ్లు ఉంటాయో వేచి చూడాల్సిందే.

## వేగంలో నత్తేనయం....

### ఆగిపోయిన ఫైర్‌స్టేషన్ నిర్మాణ పనులు

వెక్కిరిస్తున్న శిలాఫలకం ● వర్షం కురిస్తే సిబ్బందికి ఇబ్బందే

- పట్టించుకోని ప్రభుత్వం


ఆగిపోయిన ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులు - నాలుగేళ్లుగా వెక్కిరిస్తున్న శిలాఫలకం

జమ్మలమడుగు, మే4: స్థానిక ముద్దనూరు రోడ్డులో ఫైర్‌స్టేషన్ కార్యాలయం ఉంది. పాత భవనాలు పైకప్పు శ్లాబ్ కడ్డీలు బయటపడి వర్షం కురిస్తే అక్కడున్న సిబ్బందికి తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఫైర్‌స్టేషన్ కార్యాలయంలో అనేక సమస్యలున్నా పరిష్కారం కాలేదని తెలుస్తోంది. 2021 జనవరిలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శిలాఫలకం వేశారు. ఫైర్‌స్టేషన్ పక్కనే కొత్త భవనాలు నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. నాలుగున్నరేళ్లగా దాదాపు రూ.70 లక్షలకు నిర్మాణ పనులు చేపట్టే పనులు జరిగినా పిల్లర్స్ మాత్రమే ఏర్పాటు చేశారు. ప్రధాన రోడ్డు పక్కన అక్కడ వచ్చి వెళ్లిపోయేవారికి శిలాఫలకం సమాధిరాయిగా వెక్కిరిస్తోంది. అలాగే భవన నిర్మాణం కోసం పిల్లర్స్ వేసి వదిలేశారు. ఇంతవరకు పని పూర్తి చేయాలనిగానీ, ఏ ఒక్కరికీ పట్టలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జమ్మలమడుగు క్యాంబెల్ వైద్యశాలలో జన్మించారని, పులివెందుల తర్వాత జమ్మలమడుగుకు సీఎం ప్రత్యేక నిఘా పెట్టి అభివృద్ధి చేస్తారని అప్పట్లో స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చెప్పినట్లుగా తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రస్తుతం నిర్మాణ పనులు ఆగిపోయి ఫైర్‌స్టేషన్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెల నుంచి వర్షాలు కురిస్తే సిబ్బందికి ఇబ్బంది తప్పదని పలువురు వాపోతున్నారు.

# డబుల్ ఇంజిన్ సర్కారుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం




బద్వేలులో వికలాంగులతో మాట్లాడుతున్న బొజ్జ రోశన్న, గోపవరంలో ప్రచారం నిర్వహిస్తున్న రితీష్‌రెడ్డి తదితరులు

బద్వేలుటౌన్ మే 4 : డబుల్ ఇంజిన్ సర్కారుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్‌లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో చంద్రబాబు సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ జనసేననాయకులు పాల్గొన్నారు.

**బొజ్జ రోశన్నను ఆశీర్వదించి గెలిపించండి..:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్నను గెలిపించాలని బొజ్జ రోశన్న సతీమణి బొజ్జ అరుణమ్మ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో బొజ్జ రోశన్నను గెలిపించాలంటూ ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మస్తాన్‌బాబు, విజయ్‌కుమార్, రమణ య్య, కొంకుల రవికుమార్, హసీనా పాల్గొన్నారు.

**అట్లూరు..:** అట్లూరు మండలంలోని కమలకూరు, మన్నెంవారిపల్లెలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు మండల కూటమి నాయకులు బోవిళ్ల నందగోపాల్‌రెడ్డి, మంచూరి సూర్యనారాయణరెడ్డి, మండల ఇన్‌ఛార్జ్ రెడ్డయ్య, కలువాయి రామక్రిష్ణరెడ్డి, మన్యం రామసుబ్బారెడ్డి, ఆరవ శ్రీనివాసులురెడ్డి ఉపాధి కూలీలకు భరోసా ఇచ్చారు. గతంలోరూ.250 కూలీని రూ.300 బీజేపీ ప్రభుత్వం పెంచిందన్నారు. వేసవి తాపానికి మజ్జిగ బాటళ్లు పంపిణీ చేశారు. బద్వేలు కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న కమలం గుర్తుకు కడప ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి సైకిలు గుర్తుకు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లు వెంకటసుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బి.కోడూరు..:** ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్నను కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ తంగేడుపల్లె గ్రామ ఉపాధి కూలీలకు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామసుబ్బారెడ్డి కోరారు. ప్రతి ఒక్కరూ కమలం గుర్తుపై ఓటువేసి బొజ్జ రోశన్నను గెలిపించాలని ఆయన అన్నారు.అనంతరం ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోడి భాస్కర్‌రెడ్డి, గోడి రమణారెడ్డి, పెద్దిరెడ్డి అమర్‌నాథరెడ్డి, సతీష్‌రెడ్డి, చెన్నక్రిష్ణారెడ్డి, శివరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పోరుమామిళ్ల..:** కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. శనివారం సాయంత్రం పోరుమామిళ్లలోని కొత్త కుమ్మరివీధిలో శివారపుపెద్ద నరసింహులు ఆధ్వర్యంలో 30 కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఆయన అత్యధిక మెజార్టీ సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాగా కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసం మండలంలో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు ప్రచారం చేశారు. శనివారం గానుగపెంట పంచాయతీలో రోశన్నసతీమణి అరుణమ్మ ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే రోశన్న సోదరుడు చిన్నయ్య కాల్వకట్ట తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. అలాగే చిన్నాయపల్లె, రంగసముద్రం, దమ్మనపల్లె, కాల్వకట్ట,ప్రాంతాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.

**గోపవరం..:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బాబు మళ్లీ సీఎం కావాలని టీడీపీ యువనాయకుడు రితీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాల్వపల్లెలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎన్‌డీఏకూటమి అభ్యర్థి రోశన్నను గెలిపించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగసాని బుజ్జి, కె.శ్రీను, వెంకటసుబ్బయ్య, రామసుబ్బారెడ్డి, శేషయ్య, బాలచెన్నయ్య,రమణయ్య, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.



పోరుమామిళ్లలో విజయమ్మసమక్షంలో టీడీపీలో చేరుతున్న దృశ్యం



బద్వేలులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బొజ్జ అరుణమ్మ



బీకోడూరులో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న రామసుబ్బారెడ్డి

# అబద్ధాల రాచమల్లును ఇంటికి పంపండి




33వార్డు ప్రచారంలో పాల్గొన్న వరదరాజులరెడ్డి, చౌరెడ్డిపల్లె కల్లూరు ప్రచారంలో వరదకు గజమాలతో స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

ప్రొద్దుటూరు ,మే 4 : మాట మాట్లడితే అబద్ధాలు ఆడే వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని ఇంటికి పంపాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు.శనివారం 33 వార్డులోని గురవయ్యతోట, రామేశ్వరం రోడ్డు ప్రాంతాలలో 24 వార్డు మౌలానా అజాద్‌వీధులలో కూటమి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వరదరాజులరెడ్డికి గజమాలతో ప్రజలు ఆహ్వానం పలికారు. వచ్చేఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం ఖాయమని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వీఎస్ ముక్తియార్, ఆసం రఘురామిరెడ్డి, ఈవీ సుధాకర్ రెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్, రాంసంజీవరెడ్డి, బద్వేలు శ్రీనివాసులరెడ్డి ,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

**ఐదేళ్ళలో వైసీపీ క్రీడాకారులను నిర్లక్ష్యం చేసింది..:** ఐదేళ్ళ వైసీపీ పాలనలో క్రీడాకారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ అనిబిసెంటు క్రీడా మైదానంలో కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన వరదరాజులరెడ్డిని భూపేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి క్రీడా మైదానంలో కూరగాయల మార్కెట్‌పెట్టి క్రీడాకారులు, వాకర్స్‌కు తీవ్ర ఇబ్బందులు కలుగజేశారన్నారు. మున్సిపల్ గ్రౌండ్ నాశనం చేశాడన్నారు. రాబోవు ఎన్నికల్లో రాచమల్లును ఓడించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు న్యాయవాది మార్తల సుధాకర్‌రెడ్డి రసూల్‌గౌస్ పాల్గొన్నారు.

**వరదరాజులరెడ్డి గెలుపు ప్రొద్దుటూరుకు మలుపు..:** వరదరాజులరెడ్డి గెలుపు ప్రొద్దుటూరుకు మలుపు అని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య పేర్కొన్నారు. శనివారం 11 వార్డు కోనేటి కాల్వ వీధి గిడ్డంగి వీధులలో టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కూటిమి అభ్యర్థులైన వరదరాజులరెడ్డి, భూపేశ్‌రెడ్డిని ఎమ్మెల్యే ఎంపీలుగా గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు.కార్యక్రమంలో గాండ్ల సంఘం అధ్యక్షుడు నాగయ్య జీసీ పుల్లయ్య, గోపవరం శ్రీను, తులసయ్య, పాలూరు ప్రసాద్ దుగ్గిశేఖర్ నల్లం రవిశంకర్ పాల్గొన్నారు.

**వైసీపీ మోసపూరిత పాలనకు చరమగీతం పాడండి..:** వైసీపీ మోసపూరిత పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కల్లూరు,చౌరెడ్డి పల్లెలలో టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వస్తే గ్రామాలు స్వయం అభివృద్ధి చెందుతాయన్నారు. కార్ర్యమంలో మండల టీడీపీ కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, మాజీఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఈవీ సుధాకర్‌రెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్, చౌరెడ్డిపల్లె కట్టమీది రామకృష్ణారెడ్డి, మెహన్‌రెడ్డి, కొండారెడ్డి, రాజేష్ యాదవ్, రఘురామిరెడ్డి,ఓబులరెడ్డి, ప్రతాప్, శివ, రాము, పుల్లయ్య, రామిరెడ్డి,వల్లూరు నిరంజన్‌రెడ్డి శ్రీకాంత్ రెడ్డి,బాలరాజు, ఎల్లయ్య, గొల్లనరసింహరావు, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**తాళ్ళమాపురంలో టీడీపీలో చేరికలు..:** మండల పరిధిలోని తాళ్లమాపురంలో వైసీపీనుంచి టీడీపీలోకి బాలసుబ్బరాయుడు, అంకిరెడ్డి, శంకర్, బాబులతో పాటు పలు కుటుంబాలు చేరాయి. శనివారం సాయంత్రం వరదరాజులరెడ్డి వీరికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,మాజీఎంపీపీ రాఘవరెడ్డి, బాబుల్‌రెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్, ఈవీ సుధాకర్‌రెడ్డి చది పిరాళ్ల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



మున్సిపల్ గ్రౌండ్ లో క్రీడాకారులతో మాట్లాడుతున్న కొండారెడ్డి



వరద ఆధ్వర్యంలో టీడీపీలో చేరుతున్న తాళ్లమాపురం వాసులు



11 వార్డు ప్రచారంలో పాల్గొన్న బచ్చలపుల్లయ్య

# కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబుతోనే జిల్లాకు మహర్దశ




పోట్లదుర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న భూపేశ్‌రెడ్డి, సీఎం సురేష్‌నాయుడు... ముద్దనూరు: బొందలకుంటలో టీడీపీలో చేరుతున్న వైసీపీ నేతలు

## ● టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి

కడప(ఆంధ్రజ్యోతి), మే 4 : దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మోదీ ప్రధానమంత్రి కావాలి, రాష్ట్రం నిలదొక్కుకోవాలంటే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కడప పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎర్రగుంట్ల మండలంలోని పోట్లదుర్తిలో టీడీపీ రాష్ట్ర నేత సీఎం సురేశ్‌నాయుడు, ముద్దనూరు మండలంలో భూపేశ్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి పలు కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, రైతులు ఇలా సకల జనులకు మేలు చేసేందుకే మేనిఫెస్టో రూపొందించారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే రైతులకు ఏడాదికి రూ. 20వేలు, 18ఏళ్ల నిండిన మహిళలకు నెలకు రూ.1500, చదువుకునే పిల్లలు కుటుంబంలో ఎంతమంది ఉన్న ఒక్కొక్కరికి రూ.15000, పేద కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, బీసీలకు ప్రత్యేక చట్టం, ఇలా సమాజంలోని అందరికి న్యాయం చేసేలా మేనిఫెస్టో రూపొందించారన్నారు.

**టీడీపీలే చేరిక :** జమ్మలమడుగు నియోజకవర్గంలోని ముద్దనూరు మండలం బొందలకుంటలో భూపేష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామ సర్పంచు బసవయ్య ఆధ్వర్యంలో 70కుటుంబాలవారు వైసీపీ నుంచి ఎన్డీయే కూటమిలో చేరారు. వీరిని భూపేశ్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో పార్లమెంట్ సైకిల్‌కు, అసెంబ్లీకి కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

## 'అధికారులకు వసతి, రవాణా ఏర్పాట్ల కోసం వచ్చారు'

మైదుకూరు, మే 4 : కలెక్టరేట్ పీఏ టు స్పెషల్ కలెక్టర్ జి.శ్రీనివాసులు సీఎం సభకు వచ్చే అధికారులకు వసతి, రవాణా ఏర్పాట్ల కోసం మైదుకూరుకు వచ్చారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. గత నెల 30న మైదుకూరులో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభకు భద్రతా ఏర్పాట్లను 29న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పరిశీలించారని, సీఎం భద్రత కోసం విజయవాడ నుండి వచ్చిన భద్రతాధికారులకు వసతి, బస, ఇతర సౌకర్యాలు కల్పించే నిమిత్తం కలెక్టరెట్ పీఏ టు స్పెషల్ కలెక్టర్ మైదుకూరుకు వచ్చారని తెలిపారు. ఆయన ఎన్నికల్ కోడ్ ఉల్లంఘించ లేదన్నారు.



రోడ్‌షోలో మాట్లాడుతున్న వివేకా కుమార్తె డాక్టర్ సునీత

## ముంపు వాసులకు ఎలా న్యాయం జరుగుతుంది

వివేకా కుమార్తె డాక్టర్ సునీత

కొండాపురం,మే 4: సొంత చిన్నాన్నకే న్యాయం జరగపోతే పరిహారం కోసం పోరాడుతున్న గండికోట ముంపువాసులకు ఎలా న్యాయం జరుగుతుందని వివేకా కుమార్తె డాక్టర్ సునీత ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం మండల కేంద్రమైన కొండాపురం గ్రామంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆమె మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డి,వివేకానందరెడ్డి ఆత్మలకు శాంతి చేకూరి,న్యాయం జరగాలంటే షర్మిలను కడప ఎంపీగా గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాముల బ్రహ్మానంద రెడ్డి, మండల సీపీఐ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శులు మనోహర్‌బాబు,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం, చేరికలతో దూసుకుపోతున్న పుట్టా




మైదుకూరు... పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న కేశలింగాయపల్లె వాసులు, చాపాడులో టీడీపీలో చేరిన వారు

మైదుకూరు, మే 4 : మైదుకూరు మున్సిపల్ పరిధిలోని కేశలింగాయపల్లెకు చెందిన పలువురు వైసీపీ నాయకులను టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ టీడీపీలో చేర్చుకున్నారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పసల వీరభద్రుడు, పవన్ కుమార్, వినోద్ కుమార్, నడిపి వీరయ్య, పోతులూరయ్య, నర్సరి శాంతయ్య, భాస్కర్, బండి జయరాం తదితరులకు చెందిన అనుచరులు దాదాపు 50 కుటుంబాల వారు టీడీపీలో చేరారు.

**భాగ్యనగర్‌లో 50 కుటుంబాలు చేరిక..:** మండలంలోని నంద్యాలంపేట పంచాయతీ భాగ్యనగర్‌కు చెందిన వైసీపీకి చెందిన దాదాపు 50 కుటుంబాల నాయకులు శనివారం టీడీపీలో చేరారు. ఆవుల పెద్ద గురవయ్య, బయనబోయిన వెంకట సుబ్బయ్య, యనమల అంకిరెడ్డి. పాశం హుస్సేన్, కొండా వెంకటేష్, వెంకట నారాయణ, జయరాం, పాలకొండారెడ్డి తదితరులకు చెందిన 50 కుటుంబాలు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరారు.

**విలియమ్స్ నగర్‌లో 50 కుటంబాలు చేరిక...:** పట్టణంలోని విలియమ్స్ నగర్‌కు చెందిన వైసీపీ నాయకులు ఐతాబాబు, గద్ద ధరురాజ్ , సురేష్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి దాదాపు 50 కుటుంబాల వారు టీడీపీలో చేరారు.వారిని పుట్టా సుధాకర్ యాదవ్ టీడీపీలో చేర్చుకున్నారు.

**శెట్టివారిపల్లెలో ఇంటింటి ప్రచారం..:** మున్సిపల్‌పరిధిలోని శెట్టివారిపల్లెలో టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ఇంటింటి ప్రచారం చేపట్టారు.సైకిల్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని,కరపత్రాలను పంపిణీ చేశారు.

**చాపాడు..:** మండలంలోని గుంతచీపాడు గ్రామంలో వైసీపీకి చెందిన 30 కుటుంబాలవారు శనివారం టీడీపీలో చేరారు. మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరినవారిలో మెట్టుపల్లె సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, ఇంకా 27 కుటుంబాలవారు ఉన్నారు.

**ఖాజీపేట..:** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని మండల టీడీపీ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, ఇన్‌ఛార్జి పుట్టా వెంకటస్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని బి.కొత్తపల్లె పంచాయతీలోని తిప్పాయపల్లె, బక్కాయపల్లె, చాందినగరం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోవిందరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, కమలాపురం గౌస్‌లాజం, తవ్వా సుధాకర్‌రెడ్డి, గండికోట క్రిష్ణయ్య, సుదర్శన్‌రెడ్డి, ములబాకు సుబ్బారెడ్డి, తవ్వా ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**బ్రహ్మంగారిమఠం..:** బ్రహ్మంగారిమఠం మండలంలోని మలుగుడుపాడు బీసీ కాలనీ , ఎస్సీ కాలనీ గ్రామాల్లో మండల ప్రచార సమన్వయ కర్త పుట్టా ఆనంద్ యాదవ్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ను మైదుకూరు ఎమ్మెల్యేగా ఆదరించాలని పుట్టాఆనంద్‌యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మణ్యం నాగేశ్వరరెడ్డి, మణ్యం రవిశంకర్‌రెడ్డి, మలిసేని వెంకటరమణయ్య, రంగయ్య, నాగమునెయ్య, మణ్యంరవీంద్రరెడ్డి, శేషయ్య, రమణయ్య, కత్తెరపల్లి సుబ్బిరెడ్డి, బోయపాటి మునెయ్య, గూడాల రమణ, మందగిరి రమణయ్య పిచ్చయ్య ,శివాజీ, బిజివేముల భాస్కర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, బోయపాటి రామసుబ్బయ్య, నరసింహారెడ్డి, తాళం మునెయ్య పాల్గొన్నారు.



మైదుకూరు.. భాగ్యనగర్ వాసులను టీడీపీలో చేర్చుకుంటున్న పుట్టా సుధాకర్‌యాదవ్



దువ్వూరు మండలం కటికపల్లె,యల్లాలు కొట్టాల గ్రామంలో ప్రచారం చేస్తున్న పుట్టా ప్రభాకర్‌యాదవ్



ఖాజీపేటలో పథకాల గురించి వివరిస్తున్న టీడీపీ నాయకులు



బీమరం..మలుగుడుపాడులో ఇంటింటి ప్రచారంలో పుట్టాఆనంద్‌యాదవ్

# పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ

బద్వేలు, మే 4: ఎన్నికల విధులలో పాల్గొనే వారికి కల్పిస్తున్న పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆకుల వెంకట రమణ పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ సెంటర్‌ను స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా మొత్తం 2250 మంది సిబ్బంది తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు. వీరికోసం 5వ తేది స్థానిక జడ్పీ హైస్కూల్‌లో ప్రత్యేక పోలింగ్‌కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 6వ తేదిన పోలీస్ పర్సనల్స్, అత్యవసర సేవలందించేవారు ఇతర ప్రత్యేక విభాగాలు తదితరులు ఈ నెల 6వ తేదీన పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 6,7 తేదీలలో 85 ఏళ్ల నిండిన ఓటర్లు, మంచానికి పరిమితమైన వికలాంగులు, ఓటర్లకు ఈ నెల 6, 7 తేదీలలో ప్రత్యేక పోలింగ్ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే ఓటింగ్ సదుపాయాన్ని కల్పించామన్నారు. ఈ నెల 5వ తేది ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలలోపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు వినియోగించుకోవచ్చన్నారు.

## 81 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

● పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ప్రొద్దుటూరు, మే 4: సార్వత్రిక ఎన్నికలు మే 13న జరగబోతున్నాయి. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఈ సారి 2,47,966 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలంలో మొత్తం 267 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో 81 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. వీటిలో ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో 21 కేంద్రాలు, ప్రొద్దుటూరు మండల పరిధిలో 48, రాజుపాళెం మండ లంలో 12 ఉన్నాయి. ఈ 81 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు తోపాటు సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు ప్రత్యేక నిఘా వుంటుంది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 267 పోలింగ్ కేంద్రాల్లో 2,47,966 మంది ఓటర్లు వున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 141 కేంద్రాలు, ప్రొద్దుటూరు మండల పరిధిలో 93, రాజుపాళెం మండలంలో 33 పోలింగ్ కేంద్రాలున్నాయి. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గా 15 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వైసీపీ, టీడీపీకి మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది.

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి : ఏఎస్పీ

కొండాపురం, మే 4: ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరి ంచాలని అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు కోరారు. శనివారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన కొండాపురం, పి.అనంతపురం, పొట్టిపాడు, చౌటిపల్లె, టి.కోడూ రు, ఏటూరు, సుగుమంచిపల్లె, సిరిగేపల్లె గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ శ్రీకాంత్, కొండాపురం సీఐ వేణుగోపాల్, కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐలు యోగేంద్ర, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నేడు రేపు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు ఓటింగ్

ప్రొద్దుటూరు, మే 4: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ సిబ్బందికి పోస్టల్‌బ్యాలెట్ ఓటింగుకు ఈ సారి ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఏర్పాటు చేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో గతంలో మాదిరి పోస్టల్ బ్యాలెట్‌ను ఇంటికి వద్దకు పంపడం లేదు. పోస్టల్ బ్యాలెట్ వున్న వారికి మున్సిపల్ అనిబిసెంటు హైస్కూలులో 8 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు ఓటింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. 5వ తేది ఆదివారం పీవో, ఏపీవో, ఓపీవోలు ఓటింగ్‌లో పాల్గొనవచ్చు. 6వ తేదీ పోలీసులు కింది స్థాయి సిబ్బంది తమ గుర్తింపు పత్రాలతో హాజరు కావలెను. పోస్టల్ బ్యాలెట్ జాబితాలో వారి పేర్లను పరిశీలించి ఓటింగ్‌కు అనుమతిస్తారు. నియోజకవర్గంలో 3,513 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వున్నాయి.

# ఎన్డీయే అభ్యర్థుల గెలుపు ఖాయం

● ఆది, భూపేశ్, సీఎం సురేశ్‌నాయుడు


కార్యకర్తలతో ఆదినారాయణరెడ్డి, భూపేశ్‌రెడ్డి, సీఎం సురేశ్‌నాయుడు

ఎర్రగుంట్ల, మే 4: ఎన్డీయే అభ్యర్థుల గెలుపు ఖాయమని, కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది కూటమి ప్రభుత్వాలేనని ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి సి.భూపేశ్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం.సురేష్‌నాయుడులు పేర్కొన్నారు. శనివారం ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు పోట్లదుర్తిలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సైకిల్‌కు, కమలానికి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్టీఆర్ కాలనీ, పాతవూరు, రెడ్డిగారి వీధి, నడివూరు, రామాంజనేయపురం, రజకకాలనీ, కుమ్మరి కాలనీ, ఎస్సీ కాలనీల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, ఆది సోదరుడు గోపాల్‌రెడ్డి, పోట్లదుర్తి ఎంపీటీసీ పి.శివప్రతాప్ రెడ్డి, సర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచులు వెంకటరంగయ్య, బాలముని, నేతలు గోపాల్‌నాయుడు, ఎం.మోహన్‌రెడ్డి, ఎం.జగన్‌మోహన్‌రెడ్డి, సుబ్బరాయుడు నాయుడు, మాజీ ఎంపీటీసీ గుర్రప్ప యాదవ్, శ్రీనివాసుల నాయుడు, మునిస్వామినాయుడు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

### కొండాపురం మండలం నుంచి చేరికలు

కొండాపురం మండలంలోని బుక్కపట్నానికి చెందిన పలు వైసీపీ కుటుంబాలు శనివారం ఎన్డీయే కూటమిలోకి చేరాయి. వీరిలో రామాంజుల్‌రెడ్డి, హనుమంతరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, నాగయ్య, ఓబుళరెడ్డి, సుబ్బరాయుడు, సీమాన్, అజరయ్య, వీరాంజనేయరెడ్డి, తదితరులు పోట్లదుర్తిలో ఎమ్మెల్యే అభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి సి.భూపేశ్‌రెడ్డి సమక్షంలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

### ఎన్డీయే అభ్యర్థులను గెలిపించండి: అరుణ

ఎన్డీయే కూటమి నుంచి జమ్మలమడుగు ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న సి.ఆదినారాయణరెడ్డిని, టీడీపీ తరపున ఎంపీగా పోటీచేస్తున్న భూపేశ్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఆది సతీమణి అరుణ ఓటర్లను కోరారు. శనివారం ఆమె మండలంలోని పోట్లదుర్తిలో మహిళలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడునాయుడు, కలమల్ల బాబు, ఎం.జగన్‌మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**ముద్దనూరు:** మండలంలో భారీ ఎత్తున ఎన్డీయేలోకి చేరికలు జరుగుతున్నాయి. వారికి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి సమక్షంలో బీజేపీ, టీడీపీ కండువాలు కప్పారు. శుక్రవారం రాత్రి బొందలకుంట సర్పంచ్ గాలెం మునీశ్వరి, ఆమె భర్త బసయ్య, మామ సుబ్బరాయుడు దాదాపు 50 కుటుంబాలు, ముద్దనూరు కొత్తకొట్టాలు వీధికి చెందిన గరుడాచలం ఆది, శ్రీకాంత్‌బాబు, బాలకృష్ణతో పాటు 30 కుటుంబాలు, నొస్సంవారిపల్లె 20 కుటుంబాలు ఎన్డీయేలో చేరారు.

**కొండాపురం:** మండలంలోని దొబ్బుడుపల్లె గ్రామంలో ఎన్డీయే కూటమి మండల బీజేపీ ఇన్‌ఛార్జ్ శివనారాయణరెడ్డి సమక్షంలో శనివారం ఎన్డీయే కూటమిలో చేరారు. సుధాకర్, కుమార్, పెద్దబాదుల్లా, ఆంజనేయులు తదితరులు కూటమిలో చేరారు. ఈ సందర్భంగా శివనారాయణరెడ్డి కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి రామమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జమ్మలమడుగు:** మున్సిపాలిటీ పరిధి 16వ వార్డులో శనివారం సాయంత్రం ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డికి, టీడీపీ కడప ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని ఆదినారాయణరెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం చేశారు. వీరిలో శ్రావణి, స్రవంతి, సింగంరెడ్డి శ్వేత, దీప్తిరెడ్డి, రెనీషారెడ్డి, రక్షిత, లక్ష్మి, కవిత, జకియా, టీడీపీ నాయకులు ఐఎల్ చిన్న, పొలతలబాబు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా హోం ఓటింగ్

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

రామాపురం, మే 4: జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ అధికారులకు సూచించారు. శనివారం రామాపురం మండలం నల్లగుట్టపల్లెలో హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు, 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లకు ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ఈ నేపథ్యంలో హోం ఓటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. హోం ఓటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది ఈసీ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని పలు సూచనలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ రామాపురం మండలం మేదరపల్లె చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేసి అక్కడి రిజిస్టర్‌ను పరిశీలించారు. తనిఖీ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకుని వెళుతున్నట్లు సమాచారం ఉంటే సంబంధిత అధికారులు లేదా పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద నిత్యం అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అక్కడి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి వద్దే ఓటు వేసిన 105 ఏళ్ల వెంకటరమణ

మదనపల్లె టౌన్, మే 4: మదనపల్లె మండలం చిప్పిలిలో 105 ఏళ్ల అప్పలగారి వెంకటరమణ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన హోమ్ ఓటు విధానంలో శనివారం ప్రిసైడింగ్ అధికారి ఎంపీడీవో భానుప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని 10 మంది వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓట్లు వేశారు. వీరిలో చిప్పిలి గ్రామానికి చెందిన వెంకటరమణ (105) బ్యాలెట్ పేపర్‌లో ఓటు వేసి బాక్సులో వేశారు. స్వాతంత్ర్యం వచ్చాక అన్ని సార్లు ఓటు వేసినట్లు వెంకటరమణ సంతోషం వ్యక్తం చేశారు.


చిప్పిలి గ్రామంలో ఇంట్లోనే ఓటు వేసిన 105 ఏళ్ల వెంకటరమణ

# మోదీ పర్యటనపై ఎస్పీజీ బృందం అధ్యయనం

● బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

కలికిరి, మే 4: కలికిరిలో ఈనెల 8న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా ఢిల్లీ నుంచి వచ్చిన స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూపు (ఎస్పీజీ) హెలిప్యాడ్ ఏర్పాటు చేసే స్థలాలు, బహిరంగ సభా ప్రాంగణం, హెలీప్యాడ్ నుంచి రాకపోకలు, వాహనాల పార్కింగ్, సభలోకి ప్రవేశించడానికి వివిధ ద్వారాలు తదితర అంశాలపై సుదీర్ఘ అధ్యయనం చేసింది. ఎస్పీజీ ఎస్పీ అజయ్ సింగ్ బృందంతో జిల్లా ఎస్పీ కృష్ణా రావు, డీఎస్పీ మహబూబ్ బాషా, కలికిరి సీఐ మోహన్, ఏపీఎస్పీ ఎస్ఐ శ్రీనివాసులు, ఆర్డీవో హరిప్రసాద్, తహసీల్దారు విజయకుమారి, ఆర్‌అండ్‌బీ ఇంజనీర్లతో పాటు బెంగళూరు సెంట్రల్ బీజేపీ ఎంపీ, మోదీ సభ ఇన్‌చార్జి పి.సి.మోహన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ చర్చలు జరిపారు. ప్రధానితో పాటు టీడీపీ నేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు కూడా సభలో పాల్గొంటున్న విషయం తెలిసిందే. హెలీప్యాడ్ వద్ద డబుల్ బారికేడింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా ఎస్పీజీ ఎస్పీ సూచించారు. అక్కడ వీవీఐపీ, వీఐపీ, జనరల్ వీఐపీలకు విడివిడిగా ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సైనిక్ స్కూల్‌కు ఈశాన్యం వైపున హెలీప్యాడ్‌లు ఏర్పాటు చేయడానికి ఎస్పీజీ అనుమతించింది. ఆదివారం నుంచి వీటి పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. హెలీప్యాడ్ నుంచి బహిరంగ సభకు వెళ్లే దారిని నిశితంగా పరిశీలించారు. అనంతరం బహిరంగ సభా ప్రాంగణంలో చేయాల్సిన ఏర్పాట్ల గురించి దాదాపు రెండు గంటలసేపు సమీక్షించారు. సభకు రావలసిన జనాలను ఎక్కడెక్కడ అనుమతించాలన్న దానిపై ఒక నిర్ణయానికి వచ్చారు. కనీసం లక్ష మందికి సరిపడా రూఫింగ్, కుర్చీలు వేయాలని అభిప్రాయపడ్డారు. తాగునీరు, వైద్య సదుపాయాలకు ప్రత్యేక ఏర్పాట్లుండాలని సూచించారు. ప్రొటోకాల్ మేరకు ప్రధాని కోసం అవసరమైన భద్రతా ఏర్పాట్లు, సదుపాయాల గురించి నిర్దిష్ట ప్రమాణాలను పాటించాలని చెప్పారు. కాగా ప్రధాని సభ భద్రతా నిర్వహణ కోసం పలు జిల్లాల నుంచి మూడు వేల మంది పోలీసులను తరలించనున్నారు.

### ప్రతిష్ఠాత్మకంగా బహిరంగ సభ

ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు బీజేపీ కీలక నాయకులు శనివారం స్థానికంగా ఒక కల్యాణ మండపంలో ఆంతరంగిక సమావేశం నిర్వహించారు. ప్రధాని సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించడం, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇప్పటి వరకూ పార్టీ పరంగా చేపట్టిన చర్యలు, టీడీపీ, జనసేనతో సమన్వయం చేసుకోవడంలో పురోగతి అనే మూడు అంశాలపై వీరు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నవీన్‌కుమార్ రెడ్డి, నెల్లూరు డీసీఎంఎస్ చైర్మన్ సుమంత్ రెడ్డి బీజేపీలో చేరారు. వీరిద్దరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సమావేశంలో ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి, బెంగళూరు సెంట్రల్ ఎంపీ, ప్రధాని సభ ఇన్‌చార్జి పి.సి.మోహన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మధుకర్, అఖిల భారత జాయింట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శివప్రకాష్, జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు భానుప్రకాష్ రెడ్డి, కోలా ఆనంద్, రాజంపేట ఎన్నికల ఇన్‌చార్జి సురేష్ రెడ్డి, చంద్రమౌళి, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేశ్‌నాయుడు, పీలేరు అసెంబ్లీ ఇన్‌చార్జి పొత్తూరి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి గుణశేఖర్ పాల్గొన్నారు.


ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న ఎస్పీజీ బృందం


సిద్ధమవుతున్న సభా ప్రాంగణం

## ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ పరీక్ష ఫలితాల విడుదల

కడప(ఎర్రముక్కపల్లె), మే 4: వైవీయూ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ పరీక్ష ఫలితాలను వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వైపీ వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఈశ్వర్‌రెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ అండ్ బయోమెట్రిక్స్ ఎర్త్‌సైన్స్ పరీక్షలు జనవరిలో జరిగాయన్నారు. ఎర్త్ సైన్స్ మొదటి సెమిస్టరులో 86.67 శాతం, మూడో సెమిస్టరులో వంద శాతం, ఐదో సెమిస్టరులో వందశాతం, ఏడో సెమిస్టరులో వంద శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఐదేళ్ల ఎంఎస్సీ బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్‌ఫర్మేటిక్ పరీక్షల్లో మొదటి సెమిస్టరులో 92 శాతం, 3, 5 సెమిస్టరులో వందశాతం, ఏడో సెమిస్టరులో 82.35 శాతం ఫలితాలు వచ్చాయన్నారు.

## ఎద్దులబండిని ఢీకొని వ్యక్తికి గాయాలు

కమలాపురం రూరల్, మే 4: కడప - తాడిపత్రి ప్రధాన రహదారి అమరావతి కళ్యాణ మండపం వద్ద వల్లూరు మండలం పైడికాల్వ గ్రామానికి చెందిన వ్యక్తి ఎద్ల బండిని ఢీకొని గాయాలపాలయ్యాడు. ఈయన భారతి సిమెంటు పరిశ్రమలో పనిచేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. రోజువారి విధులకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని గమనించక ముందు వైపు వెళుతున్న ఇసుక బండిని ఢీకొట్టారు. దీంతో ఆ వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు.

## ఈవీఎంల పనితీరును పరిశీలించిన కలెక్టర్

ప్రొద్దుటూరురు, మే 4: ప్రొద్దుటూరులోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో భద్రపరిచిన ఈవీఎంల పనితీరును కలెక్టర్ విజయరామరాజు శనివారం పరిశీలించారు. సాంకేతిక నిపుణులతో ఈవీఎంలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్య రాకుండా వాటిని సరైన పద్ధతిలో ఉంచాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.


ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్

# ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి

● జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిశోర్


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్‌కిశోర్

రాయచోటి (కలెక్టరేట్), మే 4: ఈవీఎంల రెండవ సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిశోర్ తెలిపారు. శనివారం రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి 2వ సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్, ఎన్నికల అబ్జర్వర్లు ఓంప్రకాశ్ బంకర్, ఎస్‌జీమూన్‌లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి 2వ సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో సత్యనారాయణ, డ్వామా పీడీ మద్దిలేటి, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు

జిల్లాలోని నియోజకవర్గాలు, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 5, 6వ తేదీల్లో జిల్లాలోని నియోజకవర్గాలు, జిల్లా కేంద్రంలో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్‌ను ఓటరుగా నమోదై ఎన్నికల విధుల్లో పాల్గొంటూ దరఖాస్తు చేసుకున్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఓటు కలిగిన వారందరూ ఆయా నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో అలాగే ఇతర జిల్లాలో ఓటు కలిగిన వారు జిల్లా కేంద్రంలో ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు.

# యువత ఓటుతోనే వైసీపీకి బుద్ధి చెప్పండి

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప(ఎర్రముక్కపల్లె), మే 4: యువత ఓటుతో వైసీపీకి బుద్ధి చెప్పాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కడప నగరం బృందావన కాలనీలో తెలుగుయువత నగర అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన తెలుగుయువత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటూ టీడీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవీరెడ్డికి యువత ఓట్లు వేసి వేయించి మెజార్టీ గెలిపించాలని అన్నారు. అధికారంలోకి వచ్చాక కడప నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు. నగరంలో ఉన్న యువతకు కొప్పర్తి పరిసర ప్రాంతాల్లో వందల సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి కల్పిస్తావన్నారు. నగరం ఐదు సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని నగరంలో కొంత మంది నగరాన్ని దోచుకుని వేల కోట్లు సంపాదించుకున్నారని విమర్శించారు. మంచినీటి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప నియోజకవర్గం పరిశీలకులు కుసుమకుమారి, టీడీపీ నాయకులు శివకొండారెడ్డి, ఆర్ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి, జనసేన నాయకులు తుంగా రమణయ్య, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి జియావుద్దీన్, జనసేన రాష్ట్ర కార్యదర్శి సాయి, కళ్యాణ్, రాజు, చక్రి, సునీల్, వెంకటరమణ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

### ఈతకు వెళ్లి యువకుడు మృతి

బ్రహ్మంగారిమఠం, మే 4: మండలంలోని పెద్దిరాజుపల్లె గ్రామానికి చెందిన సుంకర వెంకటరమణ కుమారుడు వినోద్ (23) మధ్యాహ్నం గ్రామ సమీప పొలంలో ఉన్న బావిలోకి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించినట్లు కుటుంబ సభ్యులు వెంకటరమణ తెలిపారు. విష యం తెలుసుకున్న పుట్టా ఆనంద్ యాదవ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

### మద్యం దుకాణాలు తనిఖీ

కడప(క్రైం), మే 4: జిల్లాలోని ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్లను కర్నూలు ఎక్సైజ్ కమిషనరు బి.శ్రీలత శనివారం తనిఖీలు నిర్వహించారు. కడప నగరంతో పాటు ప్రొద్దుటూరు పరిధిలోని ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్లను పరిశీలించడంతో పాటు స్టాకు రిజిస్టరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహేశ్‌కుమార్, డిపో మేనేజరు, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.